



www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 10TH APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 23 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 10 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 23 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

**మంత్రి సీతక్క వ్యాఖ్యలు**

మహబూబాబాద్,ఏప్రిల్9 తల్లిదండ్రులను వృద్ధాప్యం లో ప్రేమగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేరొ క్నొన్నారు. గురువారం మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడారు.

## జూన్ 2 నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



ఖమ్మం,ఏప్రిల్9 కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు

మిగతా 2వ పేజిలో..



# మూడు రాష్ట్రాల్లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- అధిక శాతం ఓటింగ్ నమోదు
- కేరళలో 75.01% పోలింగ్ నమోదు
- అసోంలో 84.42% ఓటింగ్.. భారీ స్పందన
- పుదుచ్చేరిలో 86.92% పోలింగ్

హైదరాబాద్, ఏప్రిల్ 09 అసోం, కేరళ, పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో చెదురుమదురు ఘటనలు మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు.కేరళ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 140 స్థానాలకు పోలింగ్ నిర్వహించగా సాయంత్రం 5 గంటల వరకు 75.01 శాతం ఓటింగ్ నమోదైంది. క్యూ లైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్ కన్నూరులో ఓటు హక్కు వినియోగించుకోగా, కేంద్ర మంత్రి సురేశ్ గోపీ, ప్రతిపక్ష నేత వీడీ సతీషన్, రాజీవ్ చంద్రశేఖరన్, నటుడు మోహన్ లాల్ తదితరులు తమ ఓటు వేశారు. రాష్ట్రవ్యాప్తంగా 30,495 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి 1.46 లక్షల మంది సిబ్బంది విధులు నిర్వర్తించారు.అసోంలో కూడా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 126 నియోజకవర్గాల్లో

మిగతా 2వ పేజిలో..

## ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాల్సిందే..



- కొన్ని వర్గాలనే అనుమతిస్తే హిందూమతానికి నష్టం
- సమాజంలో చీలికలు వస్తాయి
- సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- 1957 నాటి కేసులో తీర్పును ప్రస్తావించిన జస్టిస్ నాగరత్న

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: (అక్షరం న్యూస్) ఆలయాలు, మఠాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాలని, కొన్ని వర్గాలకే అనుమతి ఇచ్చి మరికొన్ని వర్గాలను నిరాకరించ టం వల్ల హిందూమతంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, సమాజంలో చీలికలు వస్తాయని సుప్రీంకోర్టు పేర్కొంది. శబరిమలతోపాటు దేశంలోని కొన్ని ఆలయాల్లో మహిళలకు ప్రవేశంపై ఉన్న

మిగతా 2వ పేజిలో..

## దీదీ ఆస్తులు అంతంత మాత్రమే

- చిర,చరాస్థులు కూడా లేవు
- సొంత ఇల్లు అంతకన్నా లేదు
- బ్యాకులో కేవలం రూ.12.4లక్షల నగదు నిల్వ



కోల్‌కతా,ఏప్రిల్ 9 మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ ముఖ్యమంత్రిగా దాదాపు పదిహేనేళ్లుగా కొనసాగుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఆమెను అంద రూ 'దీదీ' అని పిలుస్తారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్నప్పటికీ, ఆమె గడుపుతున్న నిరాడంబర జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు ఒక ఆదర్శంగా నిలుస్తోందని అంటున్నారు. ఇప్పటికీ తన పేరిట ఒక సొంత ఇల్లు, భూమి

మిగతా 2వ పేజిలో..

## నారీశక్తి బలోపేతమే లక్ష్యం

- మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోదీ పిలుపు
- ఏప్రిల్ 16 నుంచి చారిత్రక పార్లమెంటు సమావేశం
- చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్ లక్ష్యం
- ఐక్యంగా సహకరించాలని ప్రధానమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 09 నారీశక్తిని బలోపేతం చేయడమే లక్ష్యంగా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తీసుకురావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. ఈ మేరకు

మిగతా 2వ పేజిలో..



## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

- గతంలో కెసిఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా
- పొంగులేటిపై ఆరోపణలు కాదు..దమ్ముంటే చర్చకు రావాలి
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,ఏప్రిల్9 మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

మిగతా 2వ పేజిలో..

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

- రాజకీయాల్లో నిఖార్సయిన నేత
- జీవన్‌రెడ్డిని ప్రశంసించిన కెటిఆర్
- జగిత్యాలలో జీవన్‌తో భేటీ



జగిత్యాల,ఏప్రిల్9 ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్దాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పుడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి

మిగతా 2వ పేజిలో..

## కెసిఆర్‌తో కలసి రాష్ట్రం కోసం పనిచేస్తా

- కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు చింతిస్తున్న జనం
- 27 నెలలుగా కాంగ్రెస్‌లో క్షోభ అనుభవించాను
- మీడియాతో మాజీమంత్రి జీవన్ రెడ్డి ఆవేదన

జజగిత్యాల,ఏప్రిల్9 తాను భారత రాష్ట్ర సమితిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భేటీ అయ్యారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. తన శేష జీవితంలో కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తే.. రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడవచ్చని అన్నారు. 27 నెలలుగా చాలా క్షోభ అనుభవించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసినప్పుడు.. భావోద్వేగానికి గురయ్యాను. బీఆర్ఎస్ కంటే మెరుగైన పాలన అందిస్తారని కాంగ్రెస్‌కు ఓటేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రాష్ట్రం తిరోగమన దిశలో నడిచింది. 2014లోనే కేసీఆర్ నాయకత్వంలో పనిచేసే అవకాశం వచ్చింది. కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చినా.. కాంగ్రెస్‌లోనే కొనసాగా. రాష్ట్ర అవసరాల కోసం ఇప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తా అని జీవన్‌రెడ్డి

మిగతా 2వ పేజిలో..



## వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

చిత్తూరు,ఏప్రిల్9 పత్రికల్లో, మీడియాల్లో ఏమైనా అసత్య ప్రసారాలు వస్తే వాటిపైన శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. అలాగే వాటికి ఖండనలు ఇచ్చి తమ నిరసనలు

మిగతా 2వ పేజిలో..

# జూన్ 2 నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

➢ మొదటి పేజి తరువాయి

ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిర నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాల్సిందే..

➢ మొదటి పేజి తరువాయి

ఆంక్షలకు సంబంధించి దాఖలైన పిటిషన్ల మీద 9 మంది సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణను గురువారం కొనసాగించింది. అయ్యప్ప సేవా సమాజం, నాయర్ సేవా సమాజం, క్షేత్ర సంరక్షణసమితి తరఫున సీనియ ర్ న్యాయవాది వైద్యనాథన్ వాదనలు వినిపిస్తూ.. కొన్నివర్గాల కోసం ఉన్న ఆలయాలు ఆ వర్గాలకే అనుమతి ఇస్తాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ధర్మాసనంలో ఒకరైన జస్టిస్ నాగరత్న స్పందిస్తూ.. 'ఏ ఆలయంలోనైనా, మఠంలోనైనా ఏదో ఒక వర్గానికే అనుమతి ఉందని, ఇతరులకు లేదని, ఇది ఆ ఆల యం, మఠం సం ప్రదాయంలో భాగమ ని ఎవరైనా చెబితే అది హిందూ మతానికి మంచిది కాదు. అనుమతి ఉన్న ఆ ప్రత్యేక వర్గానికి కూడా ఇది నష్టదాయకంగా పరిణమిస్తుంది' అని తెలిపారు. 1957లో 'వెంకటరమణ దేవరు, మైసూరు రాష్ట్రం' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ నాగరత్న ప్రస్తావించారు. కర్ణాటకలోని వెంకటరమణ దేవరు ఆలయంలోకి గౌడ సారస్వత బ్రాహ్మణులకు తప్ప ఇతరులెవరికీ అనుమతి ఉండేది కాదు. ఈ ఆచారాన్ని సుప్రీంకోర్టు పక్కనపెట్టి హిందువులు అందరికీ ప్రవేశం కల్పిస్తూ నాడు తీర్పు చెప్పింది. దీనిని గుర్తు చేస్తూ, ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాలని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. ఈ అభిప్రాయంతో జస్టిస్ అరవింద్‌కుమార్ ఏకీభవించారు.

### స్త్రీ దేవతలకు మగవాళ్లు భక్తులు..

కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు కొనసాగించారు. దేశంలో కొన్ని ఆలయాల్లో మహిళలకు ప్రవేశం లేనట్లుగానే.. మరికొన్ని ఆలయాల్లో పురుషులకు కూడా ప్రవేశం ఉండదని, ఉన్నా కూడా ఆంక్షలతో కూడిన అనుమతి మాత్రమే ఉంటుందని.. ఇవన్నీ విశ్వాసాలు, ఆచారాల్లో భాగమేగానీ.. లింగ వివక్షకు సంబంధించినవి కావన్నారు. అందువల్లే, ఈ అంశం న్యాయసమీక్ష కిందికి రాదని స్పష్టం చేశారు. పురుషులను అనుమతించని, ఆంక్షలతో మాత్రమే అనుమతించే ఆలయాల గురించి చెబుతూ.. కేరళలోని అట్టుకల్ భగవతి, చక్కులతుకవు, కొట్టన్‌కులంగర శ్రీదేవి ఆలయాలు, పుష్కర్‌లోని బ్రహ్మ ఆలయం, కన్యాకుమారిలోని భాగవతి అమ్మన్ ఆలయం, బిహార్ ముజఫర్‌పూర్‌లోని మాతా ఆలయం, అసోంలోని కామరూప కామాఖ్య ఆలయాల్లో అమలవుతున్న సంప్రదాయాలను వివరించారు. హిందూమతం మహిళలకు పురుషులతో సమానస్థాయి మాత్ర మే కాదు.. అంతకంటే గౌరవనీయమైన స్థానం ఇచ్చిందని, చారిత్రకపూర్వ కాలం నుంచి కూడా స్త్రీత్వాన్ని పూజించే సంప్రదాయం ఉందని తెలిపారు. స్త్రీ దేవతల్ని పూజించి, వారికి పురుషులు కూడా భక్తులుగా మారే సంప్రదాయం హిందూమతంలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు. ఈ కేసులో విచారణను సుప్రీంకోర్టు కొనసాగించనుంది.

# మూడు రాష్ట్రాల్లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

➢ మొదటి పేజి తరువాయి

722 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. సాయంత్రం 5 గంటల వరకు 84.42 శాతం పోలింగ్ నమోదైంది. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ గువాహటిలో ఓటు వేయగా, కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ జోర్హాట్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 31,490 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున భద్రతా సిబ్బందిని నియమించారు. కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో 30 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 294 మంది అభ్యర్థులు పోటీ చేశారు. సాయంత్రం 5 గంటల వరకు 86.92 శాతం పోలింగ్ నమోదైంది. ముఖ్యమంత్రి రంగస్వామి బులెట్ బండిపై వచ్చి ఓటు వేయడం ఆకర్షణగా నిలిచింది. మాజీ సీఎం నారాయణస్వామి కూడా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. మూడు ప్రాంతాల్లోనూ ఓటర్లు భారీగా పాల్గొనడం గమనార్హం. ఎన్నికల సంఘం పర్యవేక్షణలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తికావడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఫలితాల కోసం రాజకీయ పార్టీలతో పాటు ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

తెలప వచ్చన్నారు. అలా కాకుండా మీడియాపై భౌతిక దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడటం ఏ రాజకీయ పార్టీలకైనా తగదని అన్నారు. పత్రికా స్వేచ్ఛపై భౌతిక దాడులకు పాల్పడితే ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఆ చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. గురువారం చిత్తూరులోని ఎస్పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళ కళాశాల స్నాతకోత్సవానికి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. కళాశాల ఆవరణలో చిత్తూరు మాజీ ఎంపీ చంగల్రాయ నాయుడు సహకారంతో నూతనంగా నిర్మించిన మహిళ వసతి భవనానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లేనని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

➢ మొదటి పేజి తరువాయి

సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరఫున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా.. బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్టాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు.. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది.

# కెసిఆర్‌తో కలసి రాష్ట్రం కోసం పనిచేస్తా

➢ మొదటి పేజి తరువాయి

తెలిపారు. కేసీఆర్ సూచన మేరకు కేటీఆర్ తన ఇంటికి పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చారని అన్నారు. ప్రజాభిప్రాయం మేరకే బీఆర్ఎస్ లో చేరుతానని వెల్లడించారు జీవన్ రెడ్డి. తనను పార్టీలోకి ఆహ్వానించినందుకు కేసీఆర్, కేటీఆర్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం భావోద్వేగానికి గురి చేసిందని.. ఇవాళ బీఆర్ఎస్ తో కలవడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. గత 20 మాసాలుగా అవమానాలు తట్టుకుని ఓపిక పట్టానని అన్నారు. ఎందరి ప్రభుత్వాలో చూశాను.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం తిరోగమన దిశలో ఉందని అన్నారు జీవన్ రెడ్డి. ప్రజాభిప్రాయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని..కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. కేసీఆర్, జీవన్ రెడ్డి మధ్య నాలుగు దశాబ్దాలకుపైగా స్నేహం ఉంది. గతంలోనూ ఆయన్ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించాం. కాంగ్రెస్‌తో అనుబంధం వల్ల జీవన్‌రెడ్డి గతంలో పార్టీ మారలేదు. ఇప్పుడు మరోసారి జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించాం. రెండ్రోజుల్లో కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలుస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసుగు చెందారు. రైతులకు రూ.27 వేల కోట్ల రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారు. హామీలు అమలు చేయకుండా అనవసర మాటలు మాట్లాడుతున్నారు. ఇదిలావుంటే సీఎం రేవంత్ రెడ్డి భాషపై జనాల్లో చర్చ జరుగుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు.

# నారీశక్తి బలోపేతమే లక్ష్యం

➢ మొదటి పేజి తరువాయి

ఆయన తన అధికారిక వెబ్‌సైట్‌లో బ్లాగ్ రాస్తూ కీలక విషయాలను వెల్లడించారు.

ఏప్రిల్ 16 నుంచి ప్రారంభమయ్యే చారిత్రక పార్లమెంటు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై కీలక ప్రక్రియలు జరగనున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ సమావేశాల్లో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ అధినియం అమలుపై చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. మహిళలు పురోగమిస్తేనే సమాజం పురోగమిస్తుందని భారతీయ నాగరికత చెబుతోందని ప్రధాని అన్నారు. ఈ చట్టం కోట్లాది భారతీయ మహిళల ఆశయాలకు ప్రతిబింబంగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి నారీశక్తి బలోపేతం అత్యవసరమని స్పష్టం చేశారు.మహిళా రిజర్వేషన్ చట్టానికి ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, వ్యక్తులు అందరూ ఐక్యంగా మద్దతు ఇవ్వాలని మోదీ కోరారు. ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలో ఈ చట్టం కీలకమని తెలిపారు. దేశ భవిష్యత్తు కోసం ఇది ముఖ్యమైన అడుగని పేర్కొన్నారు. భారతదేశంలో మహిళలు ప్రతీ రంగంలోనూ విశేష విజయాలు సాధిస్తున్నారని ప్రధాని కొనియాడారు. విజ్ఞానం, క్రీడలు, సైన్యం, వ్యాపార రంగాల్లో మహిళలు అగ్రగామిగా నిలుస్తున్నారని తెలిపారు. గత దశాబ్దాల్లో మహిళలకు విద్య, ఆరోగ్యం, ఆర్థిక అవకాశాలు విస్తరించినట్లు గుర్తుచేశారు.అయితే రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం ఇంకా తక్కువగానే ఉందని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. పాలనలో మహిళల భాగస్వామ్యం పెరిగితే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, నిర్ణయాల నాణ్యత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



# తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

### మంత్రి సీతక్క వ్యాఖ్యలు

మహబూబాబాద్,ఏప్రిల్9 తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువారం మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు అందించే పౌష్టికాహార పంపిణీని కచ్చితంగా పర్యవేక్షించేందుకు స్మార్ట్ ఫోన్లు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా లబ్దిదారుల వివరాలు, ఆహార పంపిణీ వివరాలు నమోదు చేసి పారదర్శకత పెంచుతామని చెప్పుకొచ్చారు. ఆరేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# దీదీ ఆస్తులు అంతంత మాత్రమే

➢ మొదటి పేజి తరువాయి

లేవని ఆమె వెల్లడించడం మరోసారి చర్చనీయాంశంగా మారింది. త్వరలో జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భవానీ పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మమత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసే సమయంలో కూడా ఆమె ఎప్పటిలాగే తన ట్రేడ్‌మార్క్ కాటన్ చీర, హవాయి చెప్పులతో ఎంతో సాదాసీదాగా కనిపించడం అందరినీ ఆకట్టుకుంది.మమతా బెనర్జీ అఫిడవిట్‌లో సమర్పించిన ఆస్తుల వివరాలు ఇలా ఉన్నాయి. ఇండియన్ బ్యాంక్‌లో దీదీ పర్సనల్ ఖాతాలో సుమారు రూ.12.4లక్షలు ఉన్నాయి. ఎన్నికల ఖర్చుల కోసం అదే బ్యాంక్‌లో ఉన్న మరో ఖాతాలో రూ.40,000 ఉన్నాయి. అంటే మొత్తం బ్యాంకు నిల్వలు సుమారు రూ.13 లక్షలు. చేతిలో రూ.75,000 నగదు ఉన్నట్లు మమతా బెనర్జీ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. దీదీ వద్ద కేవలం 9.75గ్రాముల బంగారు ఆభరణాలు మాత్రమే ఉన్నాయి. 2021లో దాని విలువ రూ.88,887 ఉండగా, ప్రస్తుతం బంగారం రేటు పెరగడంతో రూ.1.75లక్షలకు పెరిగింది. మమత బెనర్జీకి సొంత ఇల్లు లేదు. ఎక్కడ వ్యవసాయ భూమి కానీ, నివాస స్థలాలు కానీ లేవని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కనీసం వ్యక్తిగత వాహనం కూడా లేదని ఆమె తన అఫిడవిట్‌లో తెలిపారు. గత ఐదేళ్లలో మమత బెనర్జీ ఆస్తులు తగ్గడం గమనార్హం. కాగా, 2021లో ఆమె చరాస్తులు విలువ రూ.16.72లక్షలుగా అఫిడవిట్‌లో పేర్కొన్నారు. 4.2025-26 ఆర్థిక సంవత్సరంలో దీదీకి రూ.40,600 టీడీఎస్ రిఫండ్ వచ్చినట్లు తన అఫిడవిట్‌లో తెలిపారు. ఇక రాయల్టీలు, బ్యాంక్ వడ్డీలు తన ప్రాథమిక ఆదాయ వనరుగా అఫిడవిట్‌లో పేర్కొన్నారు. నామినేషన్ పత్రాల్లో కాళీఘాట్‌లోని 30 డి హరీశ్ చటర్జీ వీధిని తన చిరునామాగా పేర్కొన్నారు మమతా బెనర్జీ. అయితే, ఆ ఇల్లు ఆమె పేరిట రిజిస్ట్రర్ మాత్రం కాలేదు. ఇప్పటి వరకు తనకంటూ ఒక సొంత ఇల్లు లేదని ఆమె అఫిడవిట్‌లో పేర్కొనడం గమనార్హం.

## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# ఎమ్మెల్యే పల్లాను బురిడీ కొట్టించిన సైబర్ నేరగాడు

జనగామ,ఏప్రిల్9 ఇప్పటి వరకు అనేకమందిని బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు తాజాగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సైబర్ నేరస్థుడి చేతిలో మోసపోయారు. ఆయన నుంచి ఓ సైబర్ నేరస్థుడు రూ.లక్ష కొట్టేశాడు. ఈనెల 5న హైదరాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరెడ్డికి ఓ అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి.. తాను ఫైనాన్స్ అడిషనల్ సెక్రటరీ అంటూ పరిచయం చేసుకున్నాడు. ఓ కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు రూ.10 లక్షల వరకు రుణాలు ఇచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యేకు చెప్పాడు. దీనికిగాను ఒక్కొక్కరికి రూ.2500 చెల్లించాలని నమ్మబలికాడు. దీంతో తన నియోజకవర్గంలోని యువతకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో సదరు అపరిచిత వ్యక్తికి ఎమ్మెల్యే పల్లా.. రూ.లక్ష ఫోన్ పే చేశారు. ఆ తర్వాత ఫైనాన్స్ అడిషనల్ సెక్రటరీకి ఫోన్ చేసి డబ్బులు వచ్చాయా? అని అడిగారు. డబ్బులు రాలేదని ఆయన సమాధానం చెప్పడంతోపాటు అసలు తాను ఫోన్ చేయలేదని తెలిపారు. దీంతో మోసపోయినట్లు గుర్తించిన ఎమ్మెల్యే పల్లా.. జూబ్లీహిల్స్ పీఎస్ సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేశారు. ఈ రకంగా బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సైబర్ నేరగాళ్ల బారిన పడటం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. స్వయంగా ఒక ప్రజాప్రతినిధిని, అది కూడా ప్రభుత్వ ఉన్నతాధికారి పేరుతో సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. సైబర్ కేటుగాళ్లు ఇప్పుడు కేవలం సామాన్యులనే కాకుండా, అత్యున్నత పదవుల్లో ఉన్న వారిని కూడా లక్ష్యంగా చేసుకుంటున్నారని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. ఎమ్మెల్యే వంటి బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారే మోసపోయారంటే, సామాన్యులు ఎంత అప్రమత్తంగా ఉండాలో ఈ ఘటన ద్వారా అర్థం చేసుకోవచ్చు. సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవడమే దీనికి ఏకైక పరిష్కారమని పలువురు చెబుతున్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి, తనను తాను తెలంగాణ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ సెక్రటరీ అనంతరామిరెడ్డిగా పరిచయం చేసుకున్నాడు. ప్రభుత్వ యంత్రాంగంలో కీలక పదవిలో ఉన్న వ్యక్తిగా నమ్మించడంతో ఎమ్మెల్యే సదరు వ్యక్తి మాటలను విశ్వసించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'వికసిత్ భారత్' పథకం కింద ఒక్కొక్కరికి రూ.10 లక్షల వరకు రుణాలు ఇస్తామని నిందితుడు నమ్మించాడు.

## 100 పడకల క్రిటికల్ కేర్ హాస్పిటల్ శంకుస్థాపన చేసిన వైద్య, ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహా



శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ ఏప్రిల్ 9 అక్షరం ప్రతినిధి:

కొండాపూర్ జిల్లా ఆసుపత్రి లో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం భవనం నిర్మాణం పనులకు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య ,వైద్య కుటుంబ సంక్షేమ ,సైన్స్ ఒ టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర రాజనర్సింహ, ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా, డిఎంహెచ్వో లలిత దేవి, రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్, నార్నె శ్రీనివాసరావు తో కలిసి శంకుస్థాపన చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ క్రిటికల్ కేర్ బ్లాక్ శంకుస్థాపనం తర్వాత.. కొండాపూర్ హాస్పిటల్, డయాగ్నస్టిక్స్ హబ్‌ను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పిఏసి చైర్మన్ గాంధీ సందర్శించారు. వైద్య సేవలు, ల్యాబ్ టెస్టులు, తదితర అంశాలపై పేషెంట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని మన నియోజకవర్గ ప్రజలకు, పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని , పేద ,మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వైద్య చికిత్స కు అవసరయ్యే నాణ్యమైన వైద్యం అందించే దిశగా ముందడుగు వేస్తున్నామని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, అన్ని హంగులతో ,సకల సౌకర్యాల తో నిర్మించి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ,నాణ్యత విషయం లో ఎక్కడా రాజీపడకూడదని పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లు సామాజిక సమానత్వానికి బలమైన పునాది

- దుర్గం ప్రమీల నగేష్



జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఏప్రిల్ 9: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేడ్కర్ ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లు దేశంలో సామాజిక సమానత్వ స్థాపనకు కీలకమైన మైలురాయిగా నిలిచిందని సమతా [illegible] నిర్వాహకురాలు దుర్గం ప్రమీల నగేష్ అన్నారు. ఏప్రిల్ 9 చారిత్రక ప్రాధాన్యతను పురస్కరించుకుని గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 1948లో ఇదే రోజున అంబేద్కర్ స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా హిందూ కోడ్ బిల్లును రాజ్యాంగ పరిషత్ ముందు ప్రవేశపెట్టారని ఆమె గుర్తుచేశారు. ఆ బిల్లు కేవలం చట్టపరమైన సంస్కరణ మాత్రమే కాకుండా, కుల, లింగ వివక్షలతో నలిగిన సమాజానికి సమానత్వ దిశగా నూతన దిశానిర్దేశం చేసినదని పేర్కొన్నారు. హిందూ సమాజంలో చెల్లాచెదురుగా ఉన్న ధర్మశాస్త్రాలు, న్యాయస్థాన తీర్పులు, సంప్రదాయాలను ఒకే చట్ట పరిమితిలోకి తీసుకువచ్చే లక్ష్యంతో ఈ బిల్లు రూపొందించబడిందని తెలిపారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించి, సమగ్ర చట్టపరమైన వ్యవస్థను ఏర్పరచడం అంబేద్కర్ ప్రధాన ఆశయమని వివరించారు. హిందూ కోడ్ బిల్లుపై వచ్చిన విమర్శలకు సమాధానంగా అంబేద్కర్ "ఆచారాలను ధ్వంసం చేయడం కాదు, సమాజ శ్రేయస్సుకు అనుకూలమైన వాటికి చట్టబద్ధత కల్పించడం" లక్ష్యమని స్పష్టం చేశారని గుర్తుచేశారు. ఈ బిల్లుతో మహిళలకు ఆస్తి హక్కు, విడాకుల హక్కు, దత్తత హక్కు వంటి కీలక హక్కులు లభించాయని, స్త్రీ సాధికారతకు ఇది బలమైన పునాది వేసిందని ఆమె అన్నారు. తీవ్ర ప్రతిబంధకాల మధ్య ప్రారంభమైన ఈ సంస్కరణలు తరువాత విడతలవారీగా చట్టరూపం దాల్చి, నేడు మహిళల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. "ఒక దేశ అభివృద్ధిని ఆ దేశ మహిళల పురోగతితో కొలవాలి" అనే అంబేద్కర్ సందేశం నేటికీ సమాజానికి మార్గదర్శకమని దుర్గం ప్రమీల నగేష్ తెలిపారు. సామాజిక న్యాయం సాధనలో ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే పాలన పై ప్రజల్లో అసంతృప్తి

- నాడు ఎడ్చాడు... నేడు ప్రజలను ఎడిపిస్తున్నాడు
- దొంగ ఓట్ల నిర్మూలన కోసం బీ.ఆర్.ఎస్ శ్రేణులు పని చేయాలి
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం లో ఎమ్మెల్యే పాలన పట్ల ప్రజల్లో ఏవగింపు వచ్చిందని,నాడు ఎన్నికల సమయంలో దొంగ ఎడ్పులు ఎడ్చి అధికారం రాగానే నేడు ప్రజలనుఎడిపిస్తున్నడని మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా దొంగ ఓట్ల నిర్మూలన బీ.ఆర్.ఎస్ పార్టీ అధినాయకత్వం తీసుకున్న విధానాలకు కట్టుబడి రామగుండం నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. గోదావరిఖని మార్కండేయ కాలనీ లోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ గురువారం జరిగిన రామగుండం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆయన మాట్లాడుతూ... ఒక్క ఓటు దుర్వినియోగం అయినా ఆయా అభ్యర్థుల భవితవ్యమే మారుతుందని అన్నారు. రామగుండం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో



చనిపోయిన వారి ఓటు ఉన్నా, ఇక్కడి నుండి వేరే చోటకు వెళ్ళినవారు ఉన్నా వారి ఓటును తొలగించే విధంగా అధికారులకు తెలియపర్చాలని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో ప్రజలు ఎమ్మెల్యే పాలన పట్ల అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. ఎన్నికలప్పుడు తమ వద్దకు వచ్చి ఏడ్చి ఇప్పుడు తమను ఏడిపిస్తున్నారని ఆవేదన చెందుతున్నారని, వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ఈ ప్రాంతంలోనే ఉండకుండా తరిమికొట్టడానికి రామగుండం నియోజకవర్గ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి మాజీ జెడ్పీటీసీ అముల నారాయణ, మురళీధర్ రావు,ఈ సమావేశం లో నాయకులు కౌశిక హరి నడిపెల్లి మురళీధర్ రావు మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణకార్పోరేటర్లు మేకల సమ్మయ్య యాదవ్ మేకల శారదా కరక పద్మ శ్రీనివాస్ రెడ్డి తోకల రమేష్ గుర్రం ముత్యాలు నాయకులు నారాయణదాసు మారుతి బోడ్డు రవీందర్ మెతుకు దేవరాజు, జెవి. రాజు, నూతి తిరుపతి, చెలుకలపల్లి శ్రీనివాస్ మేడి సదానందం కల్వచర్ల కృష్ణ వేణీ బాదె అంజలి ఇరుగురాళ్ల శ్రావన్ కోలుగూరి సాయి కుమార్ (చింటూ) పిల్లి రమేష్ గౌస్ బాబా కిరన్ జీ విరాలాల్ బుర్రి వెంకటేష్ కొడి రామకృష్ణ గుంపుల లక్ష్మి గుర్రం పద్మ మల్లేష్ పాల్గొన్నారు

## భూపోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు

- సి ఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన సిపిఐ శ్రేణులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, స్వాతంత్ర్య సమరయోధు లు, జనసేవాదళ్ స్థాపకులు, స్ఫూర్తి ప్రదాత, కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, మహా మనిషి,తన యావదాస్తిని పేదలకు పంచిన త్యాగశీలి, ధనిక పేద తేడాల్లేని సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ఆదర్శమూర్తి కామ్రేడ్ "చంద్ర రాజేశ్వరరావు"అని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే.కనక రాజ్ అన్నారు. సిపిఐ అగ్రనేత కామ్రేడ్ సి ఆర్ 32వ వర్ధంతి సందర్భంగా గురు వారం స్థానిక భాస్కర్ రావు భవన్ లో చంద్ర రాజేశ్వరరావు చిత్ర పటానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గొసిక మోహన్, గౌతం గోవర్ధన్ ఏ ఐ టి యు సీ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ కే.స్వామి, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ వేల్పుల నారాయణ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూకమ్యూనిస్టు విలువల చిరునామాచంద్ర రాజేశ్వర రావు అని అన్నారు. తొలితరం కమ్యూనిష్టు ఉద్యమఅగ్ర నాయకులలో ఒకరైన చంద్ర రాజేశ్వరరావు కృష్ణాజిల్లా , చల్లపల్లికి దగ్గరగా వున్న మంగళాపురం గ్రామంలో జన్మించి ఆ ప్రాంతం లోనిపేదలకు సాగు భూముల సాధన కోసం చిన్న వయసులోనే చల్లపల్లి జమీందారు రాజాకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించారని అన్నారు. తన వాటాగా వచ్చిన భూములను పేదలకు పంచారని అన్నారు. కామ్రేడ్ రాజేశ్వరరావు గారు తన వీలునామాలో కూడా కమ్యూనిస్టు ఉన్నత విలువలు, సంప్రదాయాలు అంటే ఏమిటో చూపారని అన్నారు. ఆ వీలునామా చదివిన బిజెపి అగ్రనేత ఎల్ కె అద్వానీ కంటనీరు పెట్టుకున్నారని తెలిపారు. ప్రజా ఉద్యమకారునీగా, ఆందోళన కారునీగా, పోరాట యోధుడిగా, నిర్మాణదక్షుడిగా, నిబద్దత- నమ్మిన సిద్ధాంతం పట్ల అంకిత స్వభావం కలిగిన వాడిగా ప్రజలందరికీ చంద్ర రాజేశ్వరరావు ఆదర్శనీయుడని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి అనేక మంది యువతీ, యువకులకు జనసేవా దళ్ శిక్షణ ఇచ్చారని అన్నారు. అనేక దేశాలు తిరిగి కమ్యూనిస్టు యోధులను కలిశారని ప్రపంచంలోనే అత్యంత గొప్పదైన లెనిన్ అవార్డ్ ను పొందారని తెలిపారు. కామ్రేడ్ చంద్ర రాజేశ్వర రావు రాసిన వీలునామా మనందరికి స్ఫూర్తిదాయకం కాగలదని అన్నారు. కామ్రేడ్ సి ఆర్ బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ , ప్రజా సంఘాల నాయకులు కామ్రేడ్స్ తాల్ల పెల్లి మల్లయ్య, మాటేటి శంకర్, మడికొండ ఓదెమ్మ, కన్నం లక్ష్మి నారాయణ, టి.రమేష్ కుమార్, సిరిసిల్ల మల్లేష్, ఎం ఏ గౌస్, రెంటాల లింగయ్య,ఈశ్వర్,దుబాసి రేణుక,బూడిద మల్లేష్,కల్వల జగన్, దాసరి శ్రీనివాస్,ఎలుక పెల్లి సురేష్, మాతంగి సాగర్, నూకల మొండి, ప్రతాప్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ రామగుండంలో స్వచ్ఛత
## యోగాభ్యాస కార్యక్రమం నిర్వహణ





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: ఎన్టీపీసీ రామగుండం ఆపరేషన్ విభాగం ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛత అభియాన్‌తో పాటు యోగాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎకో పార్క్ సమీపంలోని ఆరోగ్యపథ్ వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు ఉద్యోగులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.కె. సమంత, మనీష్ అగర్వాల్ (జీఎం -- ఓ అండ్ ఎం) ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛతను రోజువారీ జీవితంలో అలవాటు చేసుకోవాలని ఉద్యోగులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా సిబ్బంది పరిశుభ్రత కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణపై తమ నిబద్ధతను చాటుకున్నారు. అనంతరం యోగాభ్యాసం, స్వల్ప వ్యాయామాలు నిర్వహించగా యువ ఇంజినీర్లు సైతం చురుకుగా పాల్గొని ఆరోగ్యంపై అవగాహన పెంపొందించారు.

స్వచ్ఛతతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించే ఈ కార్యక్రమం ఉద్యోగుల్లో జట్టు భావనను పెంపొందించడమే కాకుండా, సుస్థిర జీవన విధానాలపై అవగాహన కల్పించింది.



## ఎన్టిపిసి -- ఇడిఎఫ్ అణు విద్యుత్ ఒప్పందం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారతదేశంలో అణు విద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే దిశగా ఎన్టిపిసి లిమిటెడ్ కు ఈ డి ఎఫ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.సంబంధిత కేంద్ర ప్రభుత్వ అనుమతులు పొందిన తర్వాత, దేశంలో కొత్త అణు విద్యుత్ ప్రాజెక్టుల అవకాశాలను పరిశీలించేందుకు ఈ ఒప్పందం అమలు చేయనున్నారు.ఈ ఒప్పందం ద్వారా ఇడిఎఫ్ సంస్థ అభివృద్ధి చేసిన ఆధునిక అణు రియాక్టర్ సాంకేతికతను భారత అవసరాలకు అనుకూలంగా వినియోగించే అవకాశాలను రెండు సంస్థలు కలిసి అధ్యయనం చేయనున్నాయి. అలాగే ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాల పరిశీలన, సాంకేతిక సహకారం, స్థానికీకరణ పెంపు, ఆర్థిక అంశాల విశ్లేషణ వంటి కీలక రంగాల్లో భాగస్వామ్యం కొనసాగనుంది.ఇక ఎన్టిపిసి విస్తరణ ప్రణాళికలో భాగంగా, సంస్థ ప్రస్తుతం 89 గిగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉండగా, అదనంగా 32 గిగావాట్ల సామర్థ్యం నిర్మాణంలో ఉంది. 2032 నాటికి మొత్తం 149 గిగావాట్ల సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో పునరుత్పాదక ఇంధన వనరుల నుంచి 60 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించింది.అణు విద్యుత్, హరిత హైడ్రోజన్, బ్యాటరీ నిల్వ వంటి కొత్త రంగాల్లో విస్తరణ ద్వారా శుద్ధమైన, విశ్వసనీయమైన విద్యుత్ ఉత్పత్తిని పెంచి దేశ దీర్ఘకాలిక ఇంధన భద్రతను బలోపేతం చేయాలని ఎన్టిపిసి లక్ష్యంగా పెట్టుకుంది.

## కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

- మాజీ ఎంఎల్ఏ : భూపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా/నారాయణఖేడ్/ ఏప్రిల్ 9/అక్షరంన్యూస్:

ొన్నవరికొనుగోలు కేం ద్రాలనువెంటనే ఏర్పాటుచేయాలని నారా యణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి డిమాం డ్ చేశారుగురువారంఆయనమనూర్ మం డల కేంద్రంలో మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభు త్వం రైతులను మోసం చేస్తుందని రైతుల కు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని రై తులకు రైతురుణమాఫీ 2 లక్షల వరకు చే స్తామని దొంగ మాటలు మాయమాటలు చె ప్పిఏఒక్కరికి కూడా పూర్తిరుణమాఫీ చేయ లేదనితెలిపారురైతు భరోసాపథకం ద్వారా ఎకరాకు 15000 వేల రూపాయలు ఇస్తా మని చెప్పి రైతులను మోసం చేసిరెండు ప ర్యాయాలు రైతు భరోసావేయకుండా రైతు లను మోసం చేసి ఈ పంటకు కూడా ఎన్ని ఎకరాలు ఉన్నఒకఎకరాకు 6000మాత్రమే వేసి రైతులను మోసం చేస్తుందనితెలిపారు నారాయణఖేడ్ నియోజకవర్గంలోజొన్నలు కందులుమొక్కజొన్నపంటతోపాటువరి పం ట చేతికొచ్చినా నియోజకవర్గంలో ఇప్పటి వరకు కొనుగోలుకేంద్రాలనుఏర్పాటు చేయ లేదనిమండిపడ్డారుఅకాలవర్షాలకు రైతు లు తీవ్రంగానష్టపోతున్నారని వెంటనే ని యోజకవర్గంలోని అన్ని మండలాలలో కొ నుగోలు కేంద్రాలనుఏర్పాటు చేసిఎన్నికల హామీ మేరకు ప్రతి పంటకు బోనస్ ఇవ్వా లనిప్రభుత్వానికిడిమాండ్ చేశారుఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విఠల్ రావు పటేల్ మాజీజడ్పిటిసి నాగేందర్ మా జీ సర్పంచ్ సుధాకర్ తదితరులు ఉన్నారు

## వంతులవారిగ్రామసేవకులనందరినీ యధా విధిగా విధుల్లోకి తీసుకోవాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షుడు: చంద్రశేఖర్



కామారెడ్డి/ ఏప్రిల్ 9/ అక్షరంన్యూస్:

వం తులవారి గ్రామ సేవకులందరినీ యధావి ధిగా విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లాఅధ్యక్షుడుచంద్రశేఖర్ డిమాండ్ చేశా రు గురువారం గ్రామసేవకుల సమస్యలపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ నుకలిసిమెమోరాండం అందజే శారుఈసందర్భంగాఆయనమాట్లాడు తూ గ్రామీణ ప్రాంతాలలో తాతముత్తాతల నుం డి వంశపారపర్యంగా సుంకరీపనినీరడు ప ని చేసినఎస్సీఎస్టీ బీసీలను యధావిధిగా పనుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు గ్రామ సేవకులనుండి ప్రభుత్వ ఉద్యోగులు గా జిపివోలుగా అటెండర్లుగా వెళ్లినవారు చేసుకున్నఒప్పందంప్రకారంబకాయి డబ్బు లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలోరాజ్ వీర్ రవిశేఖర్ సాయి లుఅనిల్ గోపిసాయిలుపోచయ్యరాజయ్య నర్సింలు గ్రామ సేవకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాణించాలి..కలెక్టర్





- ముల్కనూర్ మోడల్ స్కూల్‌ను కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శన

చిగురుమామిడి/ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి)

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ ఫలితాల్లో సరికొత్త చరిత్ర సృష్టించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. ఇందుకు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆమె కోరారు. గురువారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాల విస్తీర్ణం, విద్యార్థుల సంఖ్య, బోధన విధానం వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముల్కనూర్ మోడల్ స్కూల్‌ను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. వారి చదువులు, వసతులు, పరీక్షల సిద్ధతపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల భవన సముదాయం, పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు కృషి చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, తహసీల్దార్ ముద్దసాని రమేష్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సర్పంచ్ సాంబారి భారతమ్మ,ఎంపీడీవో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### చిగురుమామిడి పీహెచ్‌సీపై కలెక్టర్ సమీక్ష

చిగురుమామిడి మండల కేంద్రం లోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. పేషంట్లతో మాట్లాడి వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో సమావేశమై ప్రజల మెప్పు పొందేలా సేవలు అందించాలని సూచించారు.బాధ్యతాయుతంగా సేవలు అందిస్తే ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. పీహెచ్‌సీలోని విభాగాలు, మందుల నిల్వలను పరిశీలించిన కలెక్టర్ పక్కనే ఉన్న పల్లె దవాఖానను కూడా సందర్శించారు. ఈకార్యక్రమంలో డిపిఓ జగదీశ్వర్ ,తాసిల్దార్ రమేష్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,ఎంపీడీవో విజయ్ కుమార్, సర్పంచ్ ఆకవరం భవాని, వైద్య అధికారి రమేష్,అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


# ఇబ్రహీంపూర్ క్రషర్ పై చర్యలు తీసుకోవడంలో విఫలమైన అధికారులు..!



రఘునాథపల్లి, ఏప్రిల్ 09: జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ లో నాగధర కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎంఎస్ జెఎంఆర్ ప్రాజెక్ట్స్ మేనేజింగ్ పార్టనర్ నిర్వహిస్తున్న స్టోన్ క్రషర్ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి యదేచ్ఛగా కార్యకలపాలను నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో పూరి గా విఫలమయ్యారన్న ఆరోపణలున్నాయి. క్రషర్ నిర్వాహకులు ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరించడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడంతో పాటు పర్యావరణానికి హాని కలుడగం, ప్రజలు భద్రతకు ప్రమాదం ఏర్పడే పరిస్థితులు నెలకొన్నాయి. నిర్వాహకులు ఇంతటితో ఆగకుండా ఎలాగైనా మరొకరికి లీజ్ పేరుతో స్టోన్ క్రషర్ ను అప్పగించి.. చేతులు దులుపుకోవడానికి పావులు కలిపే దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. దీంతో హైదరాబాద్ కు చెందిన జలగం శ్రీనివాస రావును క్రషర్ నిర్వాహకులు ఎలాగో బురిడి కొట్టించి లీజ్ అగ్రిమెంట్ పత్రం రాసిచ్చి సుమారు రూ.25 లక్షల వరకు కాజేశారు. లీజ్ కు తీసుకున్న శ్రీనివాస రావు క్రషర్ నిర్వహణ చెపట్టడా నికి చర్యలు తీసుకుంటున్న సమ యంలో క్రషర్ కు సంబంధించిన నిజనిజాలు ఒక్కొక్కటిగా బయటకు రావడంతో.. బెంబేలెత్తిన శ్రీనివాస రావు తాను ఘరానా మోసానికి గురైనట్లు గుర్తించి కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో గతంలో క్రషర్ నిర్వాహకుల ఆక్రమల బాగోతం బయట పడింది. గతంలో చట్టపరమైన ఎలాంటి అనుమతులు లేకుండానే క్రషర్ ను నిర్వహించి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టినట్లు అవగతమవుతుంది. ఇప్పటికైన లీజ్ పేరుతో మమ్ములను మోసం చేసిన గతంలోని క్రషర్ నిర్వాహకులపై సంబంధిత అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఘరానా మోసానికి గురైన శ్రీనివాస రావు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# బాధ్యతలు స్వీకరించిన జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ కార్యవర్గం





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి రామగుండం జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు (2026--28 కాలానికి) నూతన కార్యవర్గం బుధవారం రాత్రి క్లబ్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. క్లబ్ అధక్షులు జిఎం త్రిపాఠి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు తమ తమ పదవులను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వారిలోఅధ్యక్షుడు: మనీష్ అగర్వాల్ముఖ్య ఉపాధ్యక్షుడు: ఉమేష్ కుమార్ మిట్టల్ఉపాధ్యక్షుడు: సచిన్ దివాకర్ ధోబ్లేఉపాధ్యక్షుడు (ఎన్నికైన): అలోక్ కుమార్ సింగ్ప్రధాన కార్యదర్శి: రంజిత్ కుమార్సహాయ కార్యదర్శి: కె. వేదవర్ధన్ఖజాంచి: కునాల్ చౌధరికమిటీ సభ్యులు:నరేష్ బొడ్డురవి సభావత్స్నేహలత గుమ్గాంకర్సుమిత్ కుమార్ అగ్రహారిబి. అంజయ్యఆర్. సంపత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ బిఎమ్ఎస్ కార్యదర్శి సాగర్ రాజు, ఐఎన్టియుసి వేముల కృష్ణయ్య సువర్తన రావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్మ్‌డ్ పోలీస్ అధికారులు, సిబ్బంది నివాస భవనాల నిర్మాణ పనులను పరిశీలించిన సీపీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ సాయుధ బలగాల అధికారుల, సిబ్బంది క్వార్టర్స్ నూతన భవనాల నిర్మాణ పనులు పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో, సీపీ గారు అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేసి, ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సీపీ వెంట పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు ,ఆర్ ఐ శేఖర్, రమేష్ ఉన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహారం



చిగురుమామిడి/ఏప్రిల్ 9 అక్షరం న్యూస్

అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని రామంచ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డిఅన్నారు.గర్భిణీలు సరైన పౌష్టిక ఆహారం తినడం వలన ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని తెలిపారు. మరియు పిల్లలకి యూనిఫామ్ అందించారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి,వార్డు సభ్యులు రాచకొండ సంపత్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఏఎన్ఎం స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్ తో పర్యావరణ హితమైన విద్యుత్తు ఉత్పత్తి సాధ్యం

- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఏప్రిల్ 09:

సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ద్వారా పర్యావరణ హితమైన విద్యుత్తు ఉత్పత్తి సాధ్యమవుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మండలంలోని ఆశ్వరావుపల్లి గ్రామ పరిధిలో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ కు సంబంధించిన స్థలాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం పరిశీలించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాంట్ ఏర్పాటు చేసే స్థలాన్ని తక్షణమే శుభ్రం చేయాలని అధికారులను దేశించారు. సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ద్వారా పర్యావరణ హితమైన విద్యుత్తు ఉత్పత్తి సాధ్యమవుతుందని, దీంతో ప్రాంతీయ అభివృద్ధి ఆశించిన స్థాయి కంటె ఎక్కువ జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో వసంత, జనగామ ఆర్డీవో గోపిరాం. తహసీల్దార్ రాజేష్ రెడ్డి, ఏపిడీ నూరోద్దిన్, ఐకేపి ఏపీఎం వినీల గ్రామ సర్పంచ్ చైతన్యతదితరులు పాల్గొన్నారు



## నిరుపేద దహన సంస్కారలకు రామకృష్ణ సేవా సమితి ద్వారా రొద్దవేణి శ్రీనివాస్ 5 వేల ఆర్థిక సహాయం

- **అయిదు వేల రూపాయలు అందించిన శ్రీనివాస్**



చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 09 (అక్షరం న్యూస్ )

రామకృష్ణ సేవాసమితి చొప్పదండి ద్వారా నిర్వహిస్తున్న పేదవారి దహన సంస్కారాల ఆర్థిక సహాయంలో భాగంగా గురువారం రోజున చొప్పదండి మున్సిపాలిటీ 11 వ వార్డు పరిధిలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ సమీపంలో నివాసం ఉంటున్న కీర్తి శంకరయ్య( 50 సం )అనారోగ్యంతో మృతి చెందగా వారు పేదవారు అయినందున అంత్యక్రియలకు రామకృష్ణ సేవాసమితిని ఆర్థిక సహాయం కోరగా దాత రొడ్డవేణి శ్రీనివాస్ తండ్రి పేరు రొడ్డవేణి రాములు స్పందించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం ను సేవాసమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, వార్డు కౌన్సిలర్ పిట్టల వేంకటేష్ సమక్షంలో సభ్యులు విశ్వహింద్ పరిషత్ మండల అధ్యక్షులు పడకంటి కృష్ణ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు.

## అంబేడ్కర్ జయంతి ఉత్సవాలకు బీఎస్పీ శంఖారావం

- **ఈనెల 14న హనుమకొండలో బీఎస్పీ భారీ బహిరంగ సభ.**



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 09/ అక్షరం న్యూస్ –:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 14న హనుమకొండలోని కేడీసీ గ్రౌండ్‌లో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనరసయ్య వెల్లడించారు.గురువారం జిల్లా కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈ సభకు సంబంధించిన గోడ ప్రతులను ఆయన ఆవిష్కరించారు.అనంతరం ఇరుకుల్ల రాజనరసయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ జోన్ ఇంచార్జి వరికిల్ల మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభకు జిల్లాలోని మూడు నియోజకవర్గాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్,సీనియర్ నాయకులు పెగ నరేష్,కాదాసి రవీందర్,మంథని నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్,పెద్దపల్లి నియోజకవర్గ కోశాధికారి మల్లారపు రవీందర్,రామగుండం నియోజకవర్గ ఇంచార్జి జింక ఉదయ్,అధ్యక్షులు జనగామ లింగయ్య,ఎల్ల స్వామి,కార్పొరేషన్ అధ్యక్షులుబివిఎఫ్ విష్ణు,నాయకులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ల సమ్మెకు సీఐటీయూ మద్దతు




పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 09/ అక్షరం న్యూస్ –:

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం టీవీఏఈజేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సీఐటీయూ పూర్తి మద్దతు ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిజన్ కార్మికులు సమ్మె చేపట్టారు. పెద్దపల్లి సర్కిల్ కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మెలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జి. జ్యోతి, సీపెల్లి రవీందర్ శుక్రవారం హాజరై మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఆర్టిజన్ల నిరవధిక సమ్మె చేస్తున్న విద్యుత్ కార్మికులు ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికుల పట్ల ప్రభుత్వం, విద్యుత్ సంస్థల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. వరంగల్ ఎన్పీడీసీఎల్ ముందు వేలాది మందితో మహాధర్నా చేసినా స్పందించకపోవడం ప్రభుత్వ మొండివైఖరికి నిదర్శన మన్నారు. ఒకే సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్స్ అమలు చేస్తూ వివక్ష చూపడం దారుణమన్నారు. అర్హత కలిగిన కార్మికులకు వెంటనే కన్వర్షన్ ఇవ్వాలని, అన్ మాన్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. జీఓ 11 ప్రకారం పీస్ రేట్, స్పాట్ బిల్లింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చే వరకు సీఐటీయూ అండగా ఉంటుందని, అవసరమైతే ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి, ఎల్లయ్య, నర్సయ్య, నరేష్, కొండయ్య, జడలు సత్యనారాయణ, కాళీం, మాంకాళి రాజు, చిన్నయ్య, రమేష్, జగన్, రాజు, తదితరులు పాల్గొన్నారు

## ఎయిర్ టెల్ సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయండి

- **తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా అధ్యక్షుడు కొలుగూరి విజయ్ కుమార్.**



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 9/ అక్షరం న్యూస్ – :

మందమర్రి పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో నిర్మిస్తున్న ఎయిర్ టెల్ సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కొలుగూరి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. సామాజిక మాధ్యమాల్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మందమర్రి తహసిల్దార్ సతీష్ కుమార్, మందమర్రి మున్సిపాలిటీ కమిషనర్ తుంగపిండి రాజలింగు సింగరేణి ఏరియా జిఎం రాధాకృష్ణ లు ఈ విషయంపై స్పందించాలని ఆయన కోరారు. సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఎయిర్ టెల్ టవర్ నిర్మాణాన్ని సింగరేణి అనుమతించడం విరమించుకోవాలన్నారు. ఉదయం గ్రౌండ్ కు వందలమంది వాకింగ్ కు జాగింగ్ కు వస్తారని ప్రజల ఆరోగ్యం కోసం ఆలోచించాలన్నారు. టవర్ నిర్మించడానికి 35 సంవత్సరాల వయసు గల చెట్లను ఇదివరకే నరికివేసి నిర్మాణం మొదలుపెట్టారన్నారు. టవర్ రేడియేషన్ వల్ల పాఠశాల పిల్లలపై అధిక దుష్ప్రభావం ఉంటుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం

- **సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు దాసరి సుదర్శన్**



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 9/ అక్షరం న్యూస్ – :

మహాత్మ జ్యోతి రావు పూలే, భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 10 గంటలకు మందమర్రి సి.ఇ.అర్ క్లబ్ లో సింగరేణి సౌజన్యంతో, మందమర్రి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో తలసేమియా,సీకిల్ సెల్ వ్యాధి గ్రస్తుల సహాయార్థం రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం మందమరి ఏరియా ఉపాధ్యక్షులు దాసరి సుదర్శన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గనుల, డిపార్ట్ మెంట్ లలోని కార్మిక సోదరులు, సోదరిమణులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి వ్యాధి గ్రస్తులకు ప్రాణదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకంపై ద్రుష్టి పెట్టండి ..డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం టౌన్/ ఏప్రిల్ 9 / అక్షరం న్యూస్ –:

: ఏఐసీసీ సూచన, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి పోలింగ్ బూత్ లొ బిఎల్ ఏ నియామక ప్రక్రియని పరిశీలించటానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ని కో ఆర్డినేటర్ గా నియమించడం జరిగినది. విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలొ నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల నియామక సన్నాహక సమావేశానికి డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములుతో కలిసి పాల్గొన్న దైద రవీందర్ మాట్లాడుతు బూత్ లెవెల్ ఆఫీసర్ ప్రాధాన్యత, వారి అవసరాన్ని వివరించి తొందర్లోనే బిఎల్ ఏ లని నియమించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ కంచర్ల.చంద్రశేఖర్,మాజీ సొసైటీ చైర్మన్లు మండే. వీరహనుమంతరావు ,కొత్వాల శ్రీనివాసరావు,సర్పంచులు గుగులోతు జానికిరాం, వజ్జా రామారావు యువజన కాంగ్రెస్ నాయకులు జీవా,రవీందర్,కోటి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఉమ్మడి ఖమ్మం జిల్లా రైల్వే సమస్యలపై ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ..

- ఢిల్లీలో కీలక భేటీ..
- డోర్నకల్- మిర్యాలగూడ, డోర్నకల్ - గద్వాల రైల్వే లైన్ల అలైన్మెంట్ మార్చాలి ...
- ప్రత్యామ్నాయంగా వెన్నారం, కురవి, అబ్బాయి పాలెం, మరిపెడ, మోతె మీదుగా ఏర్పాటు చేయండి..
- కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట రహదారి విస్తరణకు భూ మార్పిడి చేపట్టండి ..
- ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఈడీని కోరిన.. రామసహాయం
- రైల్వే నుంచి సానుకూల స్పందనతో..
- త్వరలోనే పెండింగ్ పనులకు మోక్షం




న్యూ ఢిల్లీ / ఏప్రిల్ 9 / అక్షరం న్యూస్ –:

: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న రైల్వే సమస్యలపై ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్, రైల్వే బోర్డ్ చైర్మన్, సికింద్రాబాద్ రైల్వే జీఎంలను కలిసిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) వికాస్ కుమార్ జైన్ ను కలిసి కీలక సమస్యలను వివరించారు. కొత్త రైల్వే లైన్లు, స్టేషన్ల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల పెంపుపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సానుకూల స్పందన లభించిందని ఎంపీ తెలిపారు.

### ప్రత్యామ్నాయ రైల్వే లైన్లు చేపట్టాల్సిందే..

పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా వెళ్ళనున్న డోర్నకల్ – మిర్యాలగూడ, డోర్నకల్ – గద్వాల రీ అలైన్మెంట్ల కోసం గతంలో పలు విజ్ఞాపనలు చేశామని, రైల్వే అధికారులు సర్వే కూడా పూర్తి చేశారని గుర్తు చేశారు. సానుకూల స్పందన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా వెన్నారం, కురవి, అబ్బాయిపాలెం, మరిపెడ, మోతె మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించారు. ఇందుకోసం వేగవంతంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.లిభద్రాచలం రోడ్ (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ నుంచి న్యూ గొల్లగూడెం మీదుగా జాతీయ రహదారి అంశం ప్రస్తావన, భూ మార్పిడి పై విన్నపం.రోడ్డు విస్తరణకు కొత్తగూడెం (బీడీసీఆర్) స్టేషన్ వద్ద 4,556 చ.మీ. (5,449 చదరపు గజాలు) రైల్వే భూమి అవసరమని, ఈ భూమికి బదులుగా ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద 9,969.5 చ.మీ. రాష్ట్ర ప్రభుత్వ భూమిని రైల్వేకు ఇచ్చేందుకు సిద్ధమని వివరించారు. ఈ మేరకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కలెక్టర్ల నుంచి దక్షిణ మధ్య రైల్వేకు 2025, నవం బర్ 14న ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.

## భక్తి వెల్లువలో అట్టహాసంగా ముగిసిన సమ్మక్క--సారలమ్మ అమ్మవార్ల జాతర..



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 9/ అక్షరం న్యూస్ –:

భద్రాచలం పట్టణంలోని అల్లూరి సీతారామరాజు కాలనీలో నిర్వహించిన

శ్రీ సమ్మక్క--సారలమ్మ అమ్మవార్ల జాతర చివరి రోజు అట్టహాసంగా ముగిసింది. ఉదయం 11 గంటలకు సమ్మక్క అమ్మవారిని గద్దెల వద్దకు చేర్చే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడగా, అనంతరం అమ్మవార్ల కళ్యాణం, ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లింపు కార్యక్రమాలు మరియు అన్నప్రసాద వితరణ భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగాయి.మూడురోజుల పాటు జరిగిన ఈ జాతరలో భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివాసీ సంప్రదాయాలు, ఆచారాలతో జాతర ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస రెడ్డి, ఎండీ నవాబ్ పాల్గొన్నారు. అదేవిధంగా బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పట్టణ బీజేపీ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ముత్యాల చంద్రశేఖర్, బోడ సత్యనారాయణ, ఆవుల సుబ్బారావు, చెల్లుబోయిన వెంకన్న, రామాచారి తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రీన్ భద్రాద్రి భద్రాచలం అధ్యక్షులు చిట్టే లలిత, ఆదివాసీ నాయకులు తెల్లం రమణయ్య, కొండ్రు వీరస్వామి, కుంజా శ్రీను తదితరులు పాల్గొన్నారు. జాతర నిర్వాహకులు కుంజా ధర్మా, కుంజా సంతోష్, సున్నం భూలక్ష్మి (17వ వార్డు సభ్యురాలు), కుంజా విశ్వశాంతి, కుంజా అంజలి,



సవలం వంశీ, కోడి రాంబాబు, వీరమల్లు సత్యనారాయణ, తాటి రాజు, కోర్సా నాగరాజు, మోహన్ రావు, సోడి సావిత్రి, రుక్మిణి, కోడి తులసి, కణితి నవీన్ అలాగే దేవర బాలలు గుండోజు రాజీ, సొందే రాము, కారం మహి, వేక రామారావు తదితరులు పాల్గొన్నారు.0



# ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య లక్ష్యం....

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలురు, బాలికలకు సైకిళ్ల పంపిణీ..
- బోనకల్ మండలంలోని 11 పాఠశాలల్లో 777 మంది విద్యార్థులకు లబ్ధి..
- 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం... ప్రతి ఒక్కటి రూ.200 కోట్లతో
- 119 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభం -- అల్పాహారం, రవాణా, యూనిఫామ్ సదుపాయాలు..
- జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభం..
- బోనకల్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం..

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 9/ (అక్షరం న్యూస్ –:

: ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య అందించడం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు.గురువారం బోనకల్ మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు డిప్యూటీ సీఎం సైకిళ్లను



పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మొదట ఈ సైకిళ్ల పంపిణీని బాలికలకే పరిమితం చేయాలని భావించామని, తర్వాత 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలురకూ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. బోనకల్ మండలంలోని 11 పాఠశాలల్లో మొత్తం 777 మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారని అన్నారు.విద్యార్థులు బాగా చదివితే సమాజానికి ఉపయోగపడతారని, తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయాలని సూచించారు. మానవ వనరుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, పేదరికం కారణంగా ఎవరూ విద్యలో వెనుకబడ కూడదని, ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ మాధ్యమంలో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.విద్యాశాఖ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఉండడంతో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాలు సంపాదించుకునేలా తీర్చిదిద్దాలని అన్నారు. గత ప్రభుత్వాలు విద్యపై దృష్టి పెట్టకుండా ప్రజలను దోచుకున్నాయని విమర్శించారు. సర్వే ప్రకారం అభివృద్ధి సాధ్యమయ్యేది విద్య ద్వారానేనని స్పష్టం అయిందన్నారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య



అందించేందుకు 20 నుంచి 25 ఎకరాలలో ఒక్కోటి రూ.200 కోట్ల వ్యయంతో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నివాసాలు, మైదానాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, హాస్టళ్లు తదితర అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు.రాబోయే విద్యా సంవత్సరంలో 119 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించనున్నామని తెలిపారు. ఈ పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణా సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు టై, షూస్, బెల్ట్, యూనిఫామ్ అందజేస్తామని తెలిపారు. వారానికి 3 రోజులు పాలు, 3 రోజులు రాగి జావ అందిస్తామని, నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 20 లక్షల విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకాన్ని ప్రారంభించనున్నామని, ఇందుకు అవసరమైన నిధులు బడ్జెట్‌లో కేటాయించామని తెలిపారు. జూన్ 2 నుంచి ఈ పథకం



అమల్లోకి వస్తుందని అన్నారు. విద్య ద్వారానే పేదరికాన్ని నిర్మూలించవచ్చని, అక్షరం గొప్ప ఆయుధమని అన్నారు. సమానత్వ సమాజ నిర్మాణానికి విద్య కీలకమని, అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట చదివితే ఐక్యత పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం చేతుల మీదుగా మొత్తం 777 మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సౌకర్యాలు అందిస్తోందని పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటం ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు సైకిళ్లు అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులు బాగా చదివి గ్రామం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.



### ఖమ్మం జిల్లా అటవీ శాఖ వనజీవి

# రామయ్య చిత్ర బృందానికి ఘనంగా సన్మానం..

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 9 (అక్షరం న్యూస్ –:

: జిల్లా అటవీ శాఖాధికారి (డిఎఫ్ఓ)

సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్ నేతృత్వంలో, వాసవిక్ సేవా ఫౌండేషన్ సహకారంతో "వనజీవి రామయ్య" చిత్ర బృందాన్ని గౌరవిస్తూ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి సర్కిల్ అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (సిసిఎస్ ) డాక్టర్ డి. భీమా నాయక్, ఐఎఫ్ఎస్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య తన జీవితాన్ని నిస్వార్థంగా ప్రకృతి రక్షణకు అంకితం చేశారని, ఇది ఖమ్మం జిల్లాకే కాక తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని కొనియాడారు. ఆయన పర్యావరణ ప్రస్థానంలో కుటుంబ సభ్యుల సహకారం అభినందనీయమన్నారు. ముఖ్యంగా తాను పెంచిన విలువైన ఎర్రచందనం చెట్లను ప్రభుత్వానికి అప్పగించడం ద్వారా రామయ్య తన ప్రజా శ్రేయస్సు పట్ల ఉన్న నిబద్ధతను చాటుకున్నారని గుర్తుచేశారు. అతిథిగా విచ్చేసిన మున్సిపల్ మేయర్ శ్రీమతి నీరజ మాట్లాడుతూ, రామయ్య విజయంలో ఆయన భార్య శ్రీమతి జానకమ్మ కృషి మరువలేనిదని అన్నారు. జానకమ్మ కి పెన్షన్ సౌకర్యం కల్పించే విషయంపై జిల్లా కలెక్టర్‌తో చర్చిస్తానని ఆమె హామీ



ఇచ్చారు. మరో అతిథి, అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రామయ్య జీవిత కథను స్ఫూర్తిదాయకమైన సందేశాత్మక చిత్రంగా మలుస్తున్న చిత్ర బృందాన్ని అభినందించారు.ఖమ్మం జిల్లా అటవీ శాఖాధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ, గత ఆరు నెలలుగా ఖమ్మంలోని వెలుగుమట్ల అర్బన్ పార్క్ మరియు వికారాబాద్ అటవీ ప్రాంతాల్లో షూటింగ్ కోసం అటవీ శాఖ తరపున పూర్తి సహకారం అందించామని తెలిపారు. ప్రస్తుత మరియు భవిష్యత్ తరాలు రామయ్య జీవితం నుండి స్ఫూర్తి పొంది మొక్కలు నాటడం, వన్యప్రాణులను రక్షించడాన్ని బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సినిమా ముహూర్తపు షాట్ ఫోటోను డీఎఫ్ఓ కి జ్ఞాపికగా అందజేశారు.

గద్దర్ అవార్డు – 2025: ఉత్తమ షార్ట్ ఫిలిం విభాగంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డు – 2025 గెలుచుకున్న సందర్భంగా చిత్ర బృందాన్ని సత్కరించారు.ఈ కార్యక్రమంలో దర్శకుడు మరియు నంది అవార్డు గ్రహీత వేముగంటి, నిర్మాతలు నిడిగొండ నరేష్ కుమార్ మరియు లింగంపల్లి చంద్రశేఖర్, ప్రముఖ నటుడు బ్రహ్మాజీ (వనజీవి రామయ్య పాత్రధారి), నటి నాగరాణి (జనకమ్మ పాత్రధారి), సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్ మరియు ఛాయాగ్రాహకుడు తోట వి. రమణ పాల్గొని, వారికి శాలువాలు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు.టి. దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రామయ్య తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, జానకమ్మ కి పెన్షన్ అందేలా చూడాలని అధికారులను కోరారు.దర్శకుడు వేముగంటి మరియు చిత్ర బృందం తమకు అడుగడుగునా సహకరించిన డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రామవరంకు యుద్ధ ప్రాతిపదికన నీటి సరఫరా చేపట్టాలి

- మిషన్ భగీరథ పనుల పట్ల అధికారులు అలసత్వాన్ని వీడాలి
- తక్షణమే నూతన ట్యాంకును వినియోగంలోకి తేవాలి
- స్టాండ్ బై మోటార్లను ఏర్పాటు చేసి నీటి ఎద్దడిని నివారించాలి
- పైప్‌లైన్ నిర్మాణాలవల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. షాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /రామవరం /9 ఏప్రిల్/ అక్షరం న్యూస్:

కొత్తగూడెం: రామవరం ప్రాంతానికి యుద్ధ ప్రాతిపదికన మంచినీళ్లు అందించాలని, ప్రజల దాహార్తిని తీర్చడంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. షాబీర్ పాషా డిమాండ్ చేశారు. గురువారం ఉదయం రామవరంలోని కిన్నెరసాని, మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను, నూతన ట్యాంకులను సిపిఐ ప్రతినిధి బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రూ. 125 కోట్లతో మిషన్ భగీరథ పథకాన్ని మంజూరు చేయించి, ప్రజలకు నీటి కష్టాలు తీర్చాలని కృతనిశ్చయంతో ఉంటే, అధికారుల అలసత్వం వల్ల పనులు జాప్యం అవుతున్నాయని మండిపడ్డారు. తక్షణమే పనులు పూర్తి చేసి నూతన ట్యాంకు ద్వారా నీటిని సరఫరా చేయాలని, ఈ విషయమై ఎమ్మెల్యే ఇప్పటికే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. పాత కిన్నెరసాని ట్యాంక్ ద్వారా సాయంత్రానికి నీళ్లు అందించాలని, అవాంతరాలు కలగకుండా స్టాండ్ బై మోటార్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పైప్‌లైన్ల కోసం తవ్విన శిథిలమైన రోడ్లను వెంటనే మరమ్మత్తు చేసి ప్రజల అసౌకర్యాన్ని తొలగించాలని ఆయన అధికారులను కోరారు. ప్రతినిధి బృందంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, కార్పొరేటర్లు సుధాకర్ రాజు, మునిగడప పద్మ, ఎర్రబెల్లి శంకర్, నాయకులు మర్రి గోపి, యూసుఫ్, మాటేటి గోపాల్, నగేష్, రమేష్, అంకుష్, గంటాడి కోటేశ్వరరావు, దుర్గయ్య, నాగరాజు, శివ, రాజు, జగ్గు, చందు తదితరులు ఉన్నారు.

## పోటు రంగారావు మీద పెట్టిన దేశద్రోహం కేసును వెంటనే ఎత్తివేయాలి..

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్..



ఖమ్మం జిల్లా/ తల్లాడ టౌన్ /ఏప్రిల్ 9 / అక్షరం న్యూస్ -:

సిపిఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయిన పోటు రంగారావు మీద కేంద్ర ప్రభుత్వం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్ఐఏ పెట్టిన దేశద్రోహం, ఉప, తదితర కుట్ర కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా తల్లాడ ఏన్కూర్ సంయుక్త మండల కమిటీ కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం తల్లాడ మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమిత్ షా, మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద, దేశ సంపదను అదాని, అంబానీ లకు దోచిపెడుతూ,ప్రజల మీద మోపుతున్న దేశద్రోహం, కుట్ర కేసులను,ప్రశ్నించి, వ్యతిరేకిస్తున్నందుకు, నిరసన తెలియపరచినందుకు సహించలేక బంధించుటకు ప్రభుత్వం అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తుందని వారు విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చట్టబద్ధంగా బహిరంగ కార్యకలాపాలను నిర్వహిస్తూ, ప్రజా సమస్యల మీద పోరాడుతున్నదని, పాలకవర్గాలు పెట్టుబడిదారీ వర్గాలు ప్రజలను దోపిడీ చేస్తున్న తీరుతెన్ను లను ప్రజలకు వివరించి,చైతన్య పరుస్తున్నందుకు తప్పుడు కేసులను బనాయించి జైల్ లో బంధించటానికి పూనుకున్న దని వారు విమర్శించారు. ప్రొఫెసర్ సాయిబాబా, జేఎన్యు యూనివర్సిటీ నాయకుడు ఉమర్ ఖలీదు, హర గోపాల్, విమలక్క, గాదె ఇన్నయ్య తదితరుల మీద కూడా తీవ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం,దేశద్రోహం కేసులను మోపిందనీ బెదిరి పాలకవర్గాలు వాటినే ఎత్తివేసిందని వారు తెలిపారు. అత్రాస్లో ఒక బాలిక మీద అత్యాచారం జరిపితే న్యూస్ ని కవర్ చేయడానికి వెళ్లిన కప్పన్ మీద కూడా ఉప కేసు మోపి జైల్లో బంధించిందని ఈ చర్య అప్ర ప్రజాస్వామికమైనదని వారు విమర్శించారు. పోటు రంగారావు 50 సంవత్సరాల నుండి విప్లవోద్యమంలో, పి డి ఎస్ యు, పి వై ఎల్ వంటి విద్యార్థి యువజన సంఘాలలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా విప్లవ పార్టీఆధ్వర్యలో సుదీర్ఘకాలం పోరాటాలలో పాల్గొన్నారని తెలియపరిచారు. అందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యల మీద పోరాడుతున్నందుకు కట్టడి చేయటానికి తప్పుడు ఆరోపణలు చేసి కుట్ర కేసులు బనాయిస్తుందని, ఇది ఇది దోపిడీ పాలకవర్గాలకు నచ్చటం లేదని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బనాయించిన దేశద్రోహం ఉపా లాంటి కుట్టపూరితమైన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యవర్గ సభ్యులు డి శ్రీనివాసరావు మండల కార్యవర్గ సభ్యులు గౌడ్ల పుల్లమ్మ జానీ వీరభద్రం రాంబాబు నరసింహారావు వెంకులు పుల్లయ్య పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది...

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ఎర్రుపాలెంలో 648 విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ..
- ఖమ్మం విద్యాశాఖ ఎఫ్.ఆర్.ఎస్. హాజరు లో రాష్ట్రంలో అగ్రస్థానం..
- ఎర్రుపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం..






ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 9/ (అక్షరం న్యూస్ -:

విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సి.ఎం., గురువారం ఎర్రుపాలెం మండలం కేంద్రంలోని టి.జి.ఎస్.డబ్ల్యు. రెసిడెన్షియల్ స్కూల్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థులు విద్యా సంస్థలకు చేరుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో కొంతమంది స్నేహితులు, అమ్మ ఫౌండేషన్ సహకారంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇది విద్యార్థులను చదువుకు ప్రోత్సహించేందుకు ఇచ్చే చిన్న బహుమతిగా అన్నారు.విద్య ద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం తెలంగాణ ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట చదివే విధంగా డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మీడియం, క్రీడా మైదానాలు, ల్యాబ్, లైబ్రరీ వంటి సదుపాయాలతో ఈ పాఠశాలలు రూపొందుతున్నాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలల పనులు ప్రారంభమైనట్లు, మధిర నియోజక వర్గంలోని బోనకల్ మండలం సిరిపురం గ్రామంలో పాఠశాల వేగంగా నిర్మాణంలో ఉందని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు జూన్ 2 నుండి అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభించనున్నట్లు, వారంలో మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి జావ అందించనున్నట్లు తెలిపారు. ఇకపై ఒక్క విద్యార్థి కూడా ఆకలితో ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పాఠశాలల్లో ఉచిత రవాణా, అల్పాహారం, భోజనం, యూనిఫాం, పుస్తకాలు, నాణ్యమైన విద్య అందించబడుతుందని తెలిపారు. గ్రామాల్లో ఉన్న రైతులు తమ పిల్లల చదువుల కోసం ఖర్చు చేస్తున్న డబ్బు ఇకపై ఆదా అవుతుందని చెప్పారు.ప్రజాపాలన తర్వాత డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రులకు గర్వకారణం కావాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 8వ తరగతి నుండి 10వ తరగతి, ఇంటర్ చదువుతున్న బాలురు, బాలికలకు అమ్మ ఫౌండేషన్ ద్వారా మొత్తం 648 సైకిళ్లను డిప్యూటీ సీఎం చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్య అందించేందుకు భారీగా వ్యయం చేస్తోందన్నారు.ఖమ్మం జిల్లాలో 5 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మించ నున్నట్లు, అదే విధంగా ప్రతి నియోజక వర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. అలాగే ఖమ్మం జిల్లా విద్యాశాఖ ఎఫ్ఆర్ఎస్ హాజరులో విద్యార్థులు, సిబ్బంది పరంగా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా డిప్యూటీ సీఎం మార్గదర్శకత్వంలో ఖమ్మం విద్యాశాఖ మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..





# రైతుల అభివృద్ధి లక్ష్యంగా సాగునీటి వనరుల విస్తరణకు కట్టుబడి ఉన్నాం..

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.
- చివరి ఆయకట్టు వరకు సాగునీరు సరఫరా లక్ష్యం..
- కట్టలేరు ఆనకట్ట, కాలువల ఆధునీకరణకు రూ. 36.50 కోట్లు..
- నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు..
- ఎర్రుపాలెంను మోడల్ మండలంగా అభివృద్ధి..
- జూన్ 2 నుంచి 1.15 కోట్ల కుటుంబాలకు ఇందిరమ్మ భీమా అమలు..
- కట్టలేరు ఆనకట్ట, కాలువల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 9 / అక్షరం న్యూస్ -:

రైతుల అభివృద్ధి లక్ష్యంగా సాగునీటి వనరుల విస్తరణకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు.డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క గురువారం ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంలో రూ. 36 కోట్ల 50 లక్షల వ్యయంతో 4200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే కట్టలేరు ఆనకట్ట, కాలువల ఆధునీకరణ పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని, కట్టలేరు ప్రాజెక్టు కాల క్రమేణా కాలువలు దెబ్బతినడం వల్ల రైతులకు నీరు సక్రమంగా చేరడం లేదని, చివరి రైతు వరకు నీరు అందించేందుకు ఆధునీకరణ పనులు చేపట్టినట్లు చెప్పారు.కట్టలేరు, వైరా నది, మున్నేరు మూడు నదుల నీటి ప్రవాహాలు ఉన్నప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించలేకపోయామని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పైనే దృష్టి పెట్టి ఈ ప్రాంత సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కట్టలేరు కాలువల లైనింగ్ పనులకు 36.50 కోట్లు మంజూరు చేసి చివరి రైతు వరకు నీరు చేరేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఎర్రుపాలెం ప్రాంతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు (చీఫ్రా) క్రింద కూడా సాగు ఉన్నప్పటికీ జోన్-3లో నీరు సరిగ్గా అందడం లేదని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదించినా గత ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేసిందన్నారు. సీతారామ ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం వల్ల ప్రాంతం నష్టపోయిందని తెలిపారు. జవహార్ లింక్ కాలువతో గోదావరి నీటిని ఎన్ఎస్పీతో అనుసంధానం చేసామని చెప్పారు. నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం కాలువల ఆధునీకరణను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. వ్యవసాయ అభివృద్ధితో పాటు పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు డైట్ ఛార్జీలు పెంచినట్లు తెలిపారు. ఎర్రుపాలెంను మోడల్ మండలంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.రాబోయే జూన్ 2 నుంచి రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ఇందిరమ్మ భీమా అమలు చేస్తామని ఫైన్ రైస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. టెక్నికల్ విద్యను అభివృద్ధి చేయడంతో పాటు ఏటిసి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్, పాలు, జావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళాల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఇర్రిగేషన్ ఎస్ఇ వాసంతి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## తాగునీటి సమస్య పరిష్కారం..

- సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు కు అభినందనల వెల్లువ..
- ముమ్మరంగాఅభివృద్ధి పనులు..



ఖమ్మం జిల్లా/ తల్లాడ టౌన్/ ఏప్రిల్ 9/ (అక్షరం న్యూస్ –:

తల్లాడ గ్రామపంచాయతీలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి )ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం సర్పంచ్ పదవి స్వీకరించినప్పటి నుండి తల్లాడ గ్రామపంచాయతీలోని సమస్యలను స్వయంగా పర్యవేక్షిస్తూ అభివృద్ధి పనులు చేస్తూ, గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా, బోర్ల మరమ్మతులు, డ్రైనేజీలలో పూడిక తీయించడం, తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో, కూడిక పోయిన పైపులను తొలగించడం, కొత్త పైపుల ఏర్పాటుకు చొరవ చూపడం, యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహిస్తున్నారు, గ్రామ ప్రజలు తనకు ఓటు వేసినందుకు తన వంతు గ్రామాభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు, ఆయనకు వెన్నుదన్నుగా ఉంటూ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, అభివృద్ధి పనులలో దూసుకుపోతున్నారు,తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు, సర్పంచ్ కార్యాచరణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు, సురేందర్ రెడ్డి, వేలాద్రి, చాంద్, గ్రామ పంచాయత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత క్రికెట్ జట్టులో యూనివర్సల్ విద్యార్థులు

- అండర్ 14 క్రికెట్ జట్టులో స్థానం ..



ఖమ్మం జిల్లా/ తల్లాడ టౌన్ /ఏప్రిల్ 9 / అక్షరం న్యూస్ –:

మే నెలలో శ్రీలంకలో జరగబోయే అండర్ 14 టెన్నిస్ బాల్ క్రికెట్ ద్వైపాక్షి సిరీస్ కు యూనివర్సల్ విద్యాలయ 8వ తరగతి విద్యార్థులు చెరుకూరి నాగసాయి శశిధర్, అనుమాల జ్ఞానేశ్వర్ లు ఎంపికయ్యారు. ఇటీవల బెంగళూరు,హైదరాబాదులో జరిగినటువంటి జాతీయ స్థాయి టోర్నమెంట్లో అత్యంత ప్రతిభ కనబరిచి భారత జట్టులో స్థానం సంపాదించారు. వారు ప్రతిభ గుర్తించిన టెన్నిస్ బాల్ జాతీయస్థాయి క్రికెట్ అసోసియేషన్ కమిటీ బుధవారం రాత్రి 15 మంది సభ్యులతో ప్రకటించిన భారత జట్టులో చోటు కల్పించారు . అలాగే ఎనిమిదవ తరగతి చెందిన మరో విద్యార్థి ఇజ్జగాని వెంకటేశ్వరరావు . వచ్చే నెలలో జమ్మూ, కాశ్మీర్లో జరగబోయే ఆరో నేషనల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కి ఎంపికయ్యడం జరిగింది. ఎంపిక అయిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ టి.కే ప్రసన్, డైరెక్టర్ మరీ సోఫియ ,పీఇటీ అండ్ క్రికెట్ కోచ్ కే. నాగేశ్వరరావు మరియుఉపాధ్యాయుని,ఉపాధ్యాయులువిద్యార్థులను అభినందించారు.

## భగవద్గీత కంఠస్థ పోటీలలో బంగారు పతకాలు సాధించిన బాల భారతి విద్యాలయం విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన..
- మండల విద్యాశాఖ అధికారి ఎన్. దామోదర్ ప్రసాద్.
- కెసిఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్




ఖమ్మం జిల్లా/ తల్లాడ టౌన్ /ఏప్రిల్ 9 / అక్షరం న్యూస్ –:

అవధూత దత్తపీఠం మైసూరు వారి నిర్వహించిన ఆన్ లైన్ భగవద్గీత కంఠస్థ పోటీలలో 8 మంది బాలభారతి విద్యాలయం విద్యార్థులు బంగారు పతకాలని సాధించారు. భగవద్గీతలోని 18 అధ్యాయాలు 738 శ్లోకాలను ఉచ్చరణ దోషణ లేకుండా పఠించి భగవద్గీత పోటీల్లో విజేతలుగా నిలిచారు. వీరు మే 10వ తేదీన గణపతి సచ్చితానంద స్వామిజీ చేతుల మీదుగా మైసూర్ లో బంగారు పతకాలను అందుకోనున్నారు. ఈ విద్యార్థులు కే . వేదార్యన్, వి. శ్యామ, పి. కార్తికేయ, ఆర్. రాజి, ఆర్. రేష్మిత, కే. హేమాన్విత, టి. క్రిషిత, వి. రామ మనోహర్ లను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయురాలు సునీత ని మండల విద్యాశాఖ అధికారి ఎన్. దామోదర్ ప్రసాద్ (కెసిఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ , డైరెక్టర్ కోటగిరి శ్రావణి , ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు , ఉపాధ్యాయునిఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# మధిర ప్రాంత అభివృద్ధే లక్ష్యం....

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.
- రూ. 18 కోట్ల 30 లక్షలకు పైగా నిధులతో గ్రామీణ రోడ్లకు శ్రీకారం..
- మధిరలో నూతన ఇ.ఆర్.ఓ. కార్యాలయానికి శంకుస్థాపన..
- మధిర ప్రాంతంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన.. డిప్యూటీ సీఎం.



ఖమ్మం జిల్లా/ మధిర టౌన్/ ఏప్రిల్ 9 / అక్షరం న్యూస్ –:

మధిర ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క గురువారం మధిర ప్రాంతంలో పలు అభివృద్ధి పనులకు తెలంగాణ నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా సి.ఆర్.ఆర్. (2025–26) 7 కోట్ల 71 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అంబారుపేట మాటూరుపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 10 కోట్ల 60 లక్షల నిధులతో చేపట్టిన మల్లారం నుంచి మిట్ట గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు, అదేవిధంగా మధిర పట్టణంలో విద్యుత్ శాఖకు సంబంధించి నూతన ఇ.ఆర్.ఓ. కార్యాలయ భవన నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. మధిర అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామ, పట్టణాల అభివృద్ధి ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, మౌళిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు సులభ రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. నేడు చేపట్టిన గ్రామీణ రహదారి పనులకు సుమారు రూ. 18 కోట్ల 30 లక్షలు పైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత రైతులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు మధిర పట్టణంలో నూతన ఇ.ఆర్.ఓ. కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### ఆవాస విద్యాలయాల తనిఖీలో లోపాలపై ఆగ్రహం

# ఎంఈఓకు షోకాజ్ నోటీస్ జారీకి కలెక్టర్ ఆదేశం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /9 ఏప్రిల్ / అక్షరం న్యూస్ :

పాతకొత్తగూడెంలో ఉన్న సమగ్ర శిక్ష పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాస విద్యాలయం, పట్టణ బాలుర ఆవాస విద్యాలయం ( యు ఆర్ ఎస్ )లను గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఏడవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజనం, ఆహార నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల ఇంగ్లీష్ పఠన సామర్థ్యాన్ని పరీక్షించిన కలెక్టర్, విద్యార్థుల ప్రదర్శన పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులు సరిగా చదవలేకపోవడానికి గల కారణాలపై ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించిన కలెక్టర్, బోధనలో లోపాలు ఎందుకు ఉన్నాయో వివరణ కోరారు. పట్టణ స్థాయి పాఠశాల అయినప్పటికీ విద్యార్థుల సామర్థ్యం తక్కువగా ఉండటం ఆందోళనకరమని తెలిపారు.స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, అవసరమైన సరుకులు తగినంతగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సరఫరాలో లోపాలు ఎందుకు ఉన్నాయో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అనంతరం కిచెన్‌ను పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రత లోపాన్ని గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు.ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ కాంట్రాక్టు పద్ధతిలోనే విధులు నిర్వహిస్తున్నట్లు గమనించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల అభ్యాసంపై ప్రభావం పడకుండా బాధ్యతతో పని చేయాలని సూచించారు.ఈ పాఠశాలలో వీధి బాలలు, రక్షించబడిన బాలలు, డ్రాప్ అవుట్ బాలలు చదువుతున్నందున వారికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని కలెక్టర్ అన్నారు . అయితే పర్యవేక్షణలో లోపం స్పష్టంగా కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సంబంధిత ఎంఈఓకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని అధికారులకు కలెక్టర్ అంకిత్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల నిర్వహణ, బోధన ప్రమాణాలు, విద్యార్థుల సంక్షేమంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ రాంబాయి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.









# వేసవిలో చెరకు రసం, పుచ్చకాయ రసం.. రెండింటిలో దేన్ని తీసుకోవాలి..?

దేశంలోని చాలా ప్రాంతాల్లో ఇప్పటికే వేసవి తీవ్ర రూపం దాల్చింది. అనేక చోట్ల 40 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో వేసవిలో దాహాన్ని తీర్చుకోవడం కోసం మాత్రమే కాకుండా శరీరం కోల్పోయిన ద్రవాలు, ఎలక్ట్రోలైట్స్‌ను భర్తీ చేసేందుకు కూడా ఈ సీజన్‌లో జ్యూస్‌లను తాగాల్సి ఉంటుంది. జ్యూస్‌లను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే వేసవిలో చాలా మంది హైడ్రేషన్ కోసం తాగే జ్యూస్‌లలో పుచ్చకాయ జ్యూస్ ఒకటి. ఇవి ఈ సీజన్‌లో అధికంగా లభిస్తాయి కనుక చాలా మంది వీటిని నేరుగా తినడంతోపాటు జ్యూస్‌గా చేసుకుని కూడా తీసుకుంటారు. అలాగే వేసవిలో చెరకు రసాన్ని కూడా చాలా మంది సేవిస్తుంటారు. అయితే పుచ్చకాయల రసం, చెరకు రసంలలో ఏది ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది, ఎందులో పోషకాలు అధికంగా ఉంటాయి.. అన్న వివరాలను పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

### రెండింటినీ తాగాలి..

వేసవిలో దాహాన్ని తీర్చుకోవడం కోసం చాలా మంది జ్యూస్‌లను తాగుతుంటారు. వేసవి కాలంలో శరీరంలోని ద్రవాలను సమతుల్యం చేసి హైడ్రేషన్ కోసం జ్యూస్‌లను తాగాల్సి ఉంటుంది. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవడం ద్వారా దాహాన్ని తీర్చుకోవడం మాత్రమే కాకుండా పోషకాలను కూడా పొందవచ్చు. వేసవి వేడిని తగ్గించడంలో మార్కెట్‌లో అనేక రకాల జ్యూస్‌లు అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ చెరకు రసం, పుచ్చకాయ రసం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. వీటిల్లో పోషకాలు, ఎలక్ట్రోలైట్స్, నీటి శాతం ఎక్కువగా ఉండడమే ఇందుకు కారణమని చెప్పవచ్చు. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. శరీర ఉష్ణోగ్రతను తగ్గించి చల్లదనాన్ని అందిస్తాయి. అలాగే అనేక పోషకాలను పొందవచ్చు. అయితే ఈ రెండు జ్యూస్‌లలో దేన్ని తాగాలి అని ప్రశ్నిస్తే.. అందుకు పోషకాహార నిపుణులు రెండింటినీ తాగాలని సూచిస్తున్నారు. ఇవి అనేక లాభాలను అందిస్తాయి కనుక ఒకసారి ఒక జ్యూస్‌ను, మరొకసారి మరొక జ్యూస్‌ను తాగితే ఎక్కువ లాభాలు ఉంటాయని చెబుతున్నారు.

### పోషకాలపై తయారీ విధానం ప్రభావం..

జ్యూస్‌లను తయారు చేసే విధానం వాటి పోషక విలువలపై ప్రభావం చూపిస్తుంది. కోల్డ్ ప్రెస్ పద్ధతిలో జ్యూస్ తీస్తే వాటిల్లో పోషకాలే అధికంగా ఉంటాయి. అయితే కొంత ఫైబర్ తగ్గుతుంది. చెరకు రసాన్ని ప్రత్యేక యంత్రాల ద్వారా తీస్తారన్న విషయం తెలిసిందే. ఇది కోల్డ్ ప్రెస్ విధానాన్ని పోలి ఉంటుంది. అందువల్ల చెరకు సహజసిద్ధమైన రుచి రసంలోనూ లభిస్తుంది. అలాగే అనేక



పోషకాలను పొందవచ్చు. ఇక పుచ్చకాయ ముక్కలను గ్రైండ్ చేసి రసాన్ని తీస్తారు. అందువల్ల ఫైబర్ కొంత వరకు నిల్వ ఉంటుంది. ఈ రసంలో విటమిన్ ఎ, సి, లైకోపీన్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఐసీఎంఆర్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) తెలిపిన ప్రకారం చెరకు రసంలో సహజ చక్కెరలు, ఎలక్ట్రోలైట్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అయితే అత్యంత శుభ్రమైన ప్రదేశంలో రసాన్ని తీస్తేనే ప్రయోజనం ఉంటుంది. ఇక పుచ్చకాయ రసంలో నీటి శాతం అధికంగా ఉంటుంది. అందువల్ల శరీరానికి ద్రవాలు చాలా త్వరగా లభిస్తాయి. డీహైడ్రేషన్ సమస్య త్వరగా తగ్గుతుంది.

## నాణ్యమైన విద్యుత్ ను అందించడమే ప్రజా బాట లక్ష్యం




చిగురు మామిడి/ఏప్రిల్ 9 అక్షరం న్యూస్

నాణ్యమైన విద్యుత్ ను అందించడమే ప్రజా బాట కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్ ఇ . వి. గంగాధర్ అన్నారు. చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి సెక్షన్ లోనీ సుందరగిరి గ్రామంలో ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా పలు విద్యుత్ నియంత్రికలు, స్తంభాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలో ప్రతి మంగళ, గురు, శనివారాల్లో తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ సమస్యలను తెలుసుకుంటున్నారని అన్నారు. అనంతరం నుస్లాపూర్ సబ్ డివిజన్లోని ఇందుర్తి సెక్షన్ లో గల కొండాపూర్ గ్రామంలో ఆర్ అండ్ బి ఈ ఈ తో కలిసి రోడ్డు విస్తరణ పనులను ఎస్ ఈ తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ నరేందర్, ఏఈ అన్వేష్ , సర్పంచ్ జంగ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో 48 మందికి కంటి పరీక్షలు

- ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 9/అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆసుప త్రిలోగురువారం కామారెడ్డి జిల్లా అంధత్వ నివారణసంస్థ బాన్సువాడ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత మోతి బిందు నిర్ధారణ కంటిపరీక్షలు నిర్వహించా రు ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ రవీంద్ర [illegible] తెలిపినవివరాలప్రకారం ప్రభుత్వ కంటి వైద్య సహాయ అధికారి బి హరికిషన్ కంప్యూటర్ ద్వారా48మందిరోగులకుకంటి పరీక్షలునిర్వహించినట్లుతెలిపారువీరిలోఆరుగురికి మోతిబిందుఉన్నట్లుగుర్తించి బా న్సువాడ లయన్స్ ఐహాస్పిటల్ కురిఫర్ చే సి23మందిరోగులకుకళ్ళద్దాల అవసరం ఉ న్నట్టుగుర్తించామనిఒకరికిసరోజినీదేవి కం టిఆస్పత్రికి రిఫర్ చేసినట్లుతెలిపారుఈ కా ర్యక్రమంలో వీరితోపాటు ఆర్ఎం ఓడాక్టర్ శ్రీనివాస్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీను



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ ఏప్రిల్ 9 /అక్షరం న్యూస్ –:

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల ఆరోగ్యానికి భరోసా లభిస్తుందని, పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీను అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీను ఆధ్వర్యంలో పెద్ద మునగాల గ్రామంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. మెరుపు కళావతి 30.000 రూ. గుడిపల్లి బిక్షం 60.000. రెండు చెక్కులను లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేగల వెంకటేశ్వర్లు, పసుపులేటి సంతోష్, ఉప్పతల ఎల్లయ్య, బండారు ఉపేందర్, చాపలమడుగు వెంకన్న, కిరణ్, కొమ్మిగిరి రాజా, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు "అరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహణ సీఎస్ రామకృష్ణ

- రహదారి ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో చర్యలు -- డీజీపీ శివధర్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /9 ఏప్రిల్/ అక్షరం న్యూస్ :

హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, డీజీపీ శివధర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని 13-04-2026 నుండి 18-04-2026 వరకు నిర్వహించడంపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణ మాట్లాడుతూ రవాణా శాఖ, హోం శాఖలు సంయుక్తంగా ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. దేశంలో రహదారి ప్రమాదాలు అధికంగా ఉండటం వల్ల చెడు పేరు వస్తోందని, రాష్ట్రంలో రోజుకు సుమారు 20 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఈ ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ రహదారి భద్రత అనేది ప్రమాదాల నివారణలో కీలకమని పేర్కొన్నారు. గత సంవత్సరం నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రమాదాలు కొంత మేర తగ్గినట్లు తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం: 13-04-2026న గ్రామస్థాయిలో రహదారి భద్రతపై గ్రామసభలు నిర్వహించి, రహదారి భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి కమిటీలో 8 నుండి 9 మంది సభ్యులు ఉండి, అందులో కనీసం ముగ్గురు మహిళలు ఉండాలని సూచించారు. రహదారుల సమస్యలు, ప్రమాదాలకు కారణాలు చర్చించి, భద్రత ప్రతిజ్ఞ చేయించాలని పేర్కొన్నారు. 14-04-2026న అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఎన్జీవోలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి కారణాలను విశ్లేషించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. కనీసం కొన్ని బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటిని ప్రమాదరహితంగా మార్చాలని అన్నారు. 15-04-2026న చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు నిర్వహించి, పాఠశాలల వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలపై బోర్డులు ఏర్పాటు చేయాలని, సురక్షిత బస్సు ప్రయాణంపై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. కాలనీలు, కమ్యూనిటీ హాళ్లలో అవగాహన సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. 16-04-2026న సోషల్ మీడియా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ ఉద్యోగులు రహదారి భద్రతలో ఆదర్శంగా నిలవాలని తెలిపారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, ఆటో, లారీ, బస్సు డ్రైవర్ల లైసెన్సులు, పత్రాల తనిఖీలు చేపట్టాలని సూచించారు. 17-04-2026న గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించి, పోలీసు, అంబులెన్స్ సిబ్బందికి ప్రథమ చికిత్స, బాధితుల సంరక్షణ, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు. అత్యవసర కాల్స్ (100/112) వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. 18-04-2026న ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కౌన్సెలింగ్ నిర్వహించి, వేగ పరిమితి బోర్డులు, లేన్ క్రమశిక్షణ, రహదారి సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాల బస్సుల భద్రత తనిఖీలు, డ్రైవర్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పాఠశాలల వద్ద సురక్షిత జోన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 38 బ్లాక్ స్పాట్లను ప్రమాదరహితంగా మార్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందించాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి స్థానికంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మండల, మున్సిపల్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి పూర్తి కార్యాచరణ సిద్ధం చేయాలని తెలిపారు. రహదారి భద్రతపై వినూత్న కార్యక్రమాలు చేపట్టి, కళాజాత బృందాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. రాత్రివేళ రహదారులపై జంతువుల సంచారం వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు పశుసంవర్ధక శాఖతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. అధిక ఎల్ఈడి లైట్ల వినియోగం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నందున వాటిపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని, రహదారుల వెంట ఉన్న అక్రమ ఫ్లెక్సీలు తొలగించాలని ఆదేశించారు.





అంబేద్కర్ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలు, తల్లిదండ్రులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. రహదారి భద్రత వారంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలని తెలిపారు. ఆటో, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు వైద్య శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని, ఆర్టీసీ ద్వారా కూడా డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి రేపు సాయంత్రం నాటికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, జిల్లాలో రహదారి భద్రతను అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకొని పోలీసు శాఖ అన్ని విభాగాలతో సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలైన అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం లోపించడం వంటి అంశాలపై ప్రత్యేక డ్రైవులు నిర్వహిస్తామని చెప్పారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, డిపిఓ సుధీర్, ఆర్ అండ్ బి ఈ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు, డి సి హెచ్ ఓ రవిబాబు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవార్డులకు జిల్లా కలెక్టర్ సహకారమే మూలం

- ఆసుపత్రుల్లో ఎన్నో సవాళ్లకు పరిష్కారం చూపిన కలెక్టర్
- ఏజెన్సీ ప్రాంత వైద్య సేవల్లో ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా భద్రాద్రి జిల్లా
- ధన్యవాదాలు తెలిపిన ఆసుపత్రి సూపరింటెండెంట్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/9 ఏప్రిల్ / అక్షరం న్యూస్ :

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ప్రదానం చేసిన అవార్డుల్లో సుమారు 20 శాతం అవార్డులు జిల్లా టీవీవీపీ ఆసుపత్రులకు దక్కిన సందర్భంగా ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు నేడు పాల్వంచలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నాటి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ నుండి నేటి జిల్లా కలెక్టర్ అంకిత్ వరకు సంపూర్ణ మద్దతు, సహకారం వల్లనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని సూపరింటెండెంట్లు స్పష్టం చేశారు. వివిధ సమావేశాల్లో గౌరవ ఎమ్మెల్యేలు, మంత్రివర్యులు సూచించిన అంశాలను ముందుండి అమలు చేయడంలో కలెక్టర్ గారు కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఆయన ముందడుగు, నిరంతర సహకారం సిబ్బందికి నైతిక బలం ఇచ్చి మెరుగైన ఫలితాలు సాధించడానికి దోహదపడిందన్నారు. సమయానుకూల ప్రణాళిక, ప్రోత్సాహం సిబ్బందిలో వృత్తి పట్ల నిబద్ధత పెంపొందించగా, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ దూరప్రాంతాల్లో ఆరోగ్య సేవలు, వసతులు, ప్రమాణాల మెరుగుదలకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, చొరవ చూపినట్లు పేర్కొన్నారు. గత ఒకటిన్నర సంవత్సరంగా దూరప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి విస్తృత చర్యలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో రక్త నిల్వ కేంద్రాల స్థాపన, ఆపరేషన్ థియేటర్ల అభివృద్ధి, నిపుణులైన వైద్యులను ప్రోత్సాహకాలతో నియామకం, డయాలిసిస్ కేంద్రాల ఏర్పాటు, ఓ పి డి మరియు ఆపరేషన్ థియేటర్ పరికరాల సమీకరణ, డిజిటల్ ఎక్స్-రే, ఈసీజీ యంత్రాల ఏర్పాటు, ఆసుపత్రుల మరమ్మత్తులు, పునరుద్ధరణ, సిసి కెమెరాలు, తాగునీటి సౌకర్యాలు, డైట్, శానిటేషన్ సదుపాయాలు, వార్డుల్లో ఏసీ లు , కూలర్లు తదితర మౌలిక వసతులు మెరుగుపరచబడినట్లు వివరించారు. ఈ చర్యల ఫలితంగా అవుట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్ రోగుల సంఖ్య గణనీయంగా పెరిగి, ఆసుపత్రుల్లో పడకలు సరిపోని స్థితి ఏర్పడినట్లు తెలిపారు. ప్రసవాలు, శస్త్రచికిత్సలు భారీగా పెరిగి, టోటల్ నీ రీప్లేస్‌మెంట్, ల్యాపరోస్కోపిక్ వంటి స్పెషాలిటీ సేవలు విజయవంతంగా నిర్వహించబడుతున్నట్లు పేర్కొన్నారు. క్లిష్ట కేసులను స్థానికంగానే నిర్వహించడం వల్ల రిఫరల్ కేసులు గణనీయంగా తగ్గినట్లు తెలిపారు. ఈ కృషికి రాష్ట్ర ప్రభుత్వం నుండి గతం లో సైతం గుర్తింపు లభించడంతో పాటు ఐ టి డి ఏ పీవో , రాష్ట్ర టీ వీ వి పి కమిషనర్, ఆరోగ్య కార్యదర్శి, ఆరోగ్య మంత్రివర్యులు తదితర ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు అందినట్లు తెలిపారు.

స్థానిక శాసన సభ్యులు కూడా తెలంగాణ శాసనసభలో ఈ సేవలను అభినందించడం చారిత్రాత్మక ఘట్టం గా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని ఆసుపత్రుల సూపరింటెండెంట్లు జిల్లా కలెక్టర్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్లు డాక్టర్ రామకృష్ణ, రామ్ ప్రసాద్, గౌరీ ప్రసాద్, హర్ష వర్ధన్, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ రాధ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక యుద్ధం..అనేక చేదు అనుభవాలు !





హైదరాబాద్,ఏప్రిల్9 : ట్రంప్, నెతన్యాహులు కలసి ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టడమే కాకుండా ఓ రకంగా చెప్పాలంటే ఫూల్స్‌ను చేశారు. ఇరాన్ వద్ద శుద్ధి చేసిన యురేనియం నిల్వలు ఉన్నాయని ప్రపంచాన్ని నమ్మించారు. అక్కడి నాయకత్వాన్ని మార్చాలని, తద్వారా యురేనియం స్వాధీనం చేసుకుంటామని అనుకున్నారు. కానీ ఈ రెండూ పక్కకు పోయి, ఇప్పుడు హర్మ్యూజ్ జలసంధ తెరిస్తే చాలన్నట్లుగా వ్యవహారానికి దిగారు. ఇరాన్ బిగుసుకుని కూర్చోవడంతో హర్మ్యూజ్ జలసంధి వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకునేందుకు అనూహ్యంగా పాక్‌ను ట్రంప్ రంగంలోకి దింపారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం స్వాధీనం చేసుకోవడం.. ఆ దేశంలో ప్రస్తుతం ఉన్న పాలకులను మార్చి తమకు అనుకూలంగా ఉండేవారిని నియమించడం.. అనే రెండు లక్ష్యాలతో అమెరికా, ఇజ్రాయెల్ ఆ దేశంపై యుద్ధాన్ని మొదలుపెట్టాయి. కానీ దాదాపు 40 రోజుల యుద్ధంలో అది నెరవేరలేదు. ఇరా÷– నేత కమేనీ మరణించినా, ఆయన కుమారుడు మరో నేతగా ముందుకు వచ్చారు. అక్కడి ప్రజలు కూడా అమెరికాకు లొంగలేదు. నలభై రోజులు గడిచాక పరిస్థితి చూస్తే.. ఆ రెండు లక్ష్యాలనూ సాధించడంలో ట్రంప్, నెతన్యాహులు పూర్తిగా విఫలమయ్యారనే చెప్పాలి. ప్రపంచం కూడా ఇది గుర్తించింది. వాస్తవంగా చెప్పాలంటే.. రూ.లక్షల కోట్లు ఖర్చు చేసి, వందలాది మంది ప్రాణాలను బలిగొని, ప్రత్యక్షంగా గల్ఫ్ ప్రాంతాన్ని దెబ్బతీయడానికి కారణమయ్యారు. ఇంధన కొరతకు కారణమయ్యారు. పరోక్షంగా,ప్రత్యక్షంగా ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీసారు. ట్రంప్ కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఇరాన్ క్షిపణులను ప్రయోగించడం.. చెక్కుచెదరని ఆ దేశ రాజకీయ నాయకత్వ సంకల్ప బలానికి, ఆ దేశ సైనిక సామర్థ్యానికి నిదర్శనమని రక్షణ రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక శక్తిమంతమైన దేశం చిన్నదేశంపై విరుచుకుపడి.. పూర్తిగా ఓడించలేకపోతే, అది ఆ చిన్నదేశం విజయం కిందే పరిగణించాలి. ఆ కోణంలో చూస్తే ఇరాన్‌ను ఈ యుద్ధంలో విజేతగానే చూడాలి. ఎందుకంటే సర్వనాశనం చేస్తామన్న ట్రంప్ తోక ముడిచారనే చెప్పాలి. స్వదేశంలో ట్రంప్ విపరీతమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అలాగని ఈ యుద్ధంలో ఇరాన్ సంపూర్ణంగా గెలిచిందని కూడా చెప్పలేం. ఎందుకంటే ఇరాన్ భారీగానే నష్టపోయింది. అది కుదురుకోవడానికి మరో దశాబ్దం పట్టవచ్చు. ఎందుకంటే.. ఎంతో మంది ఇరాన్ పౌరులు ఈ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. ఆ దేశంలోని మౌలికసదుపాయాలు, చమురు క్షేత్రాలు, పారిశ్రామిక కేంద్రాలు దారుణంగా దెబ్బతిన్నాయి. దేశ అగ్ర నాయకత్వాన్ని ఇరాన్ కోల్పోయింది. ఆ దేశ అణు కేంద్రాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్‌కన్నా ఎక్కువగా ఈ యుద్ధంలో నష్టపోయింది గల్ఫ్ దేశాలు. యూఏఈ, సౌదీ, కువైత్, ఇరాక్, బహరైన్‌లోని పలు ప్రాంతాలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒక్క యూఏఈపైనే ఇరాన్ దాదాపు 520 క్షిపణులు, 2000 కామికాజీ డ్రోన్లను ప్రయోగించింది. దీంతో, యూఏఈకి ఆర్థిక ఇంజన్లు అయిన దుబాయ్, షార్జా వంటివి తీవ్రంగా ప్రభావితమయ్యాయి. దుబాయ్ పర్యాటక, రియల్ ఎస్టేట్ రంగాలు కుప్పకూలాయి. అటు.. సౌదీ వద్దనున్న అత్యాధునిక అమెరికన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్.. ఇరాన్ దాడులను పూర్తిగా అడ్డుకోలేకపోయాయి. ఫలితంగా సౌదీలోని రాస్‌తనూరా వంటి చమురుశుద్ధి కర్మాగారాలు, పలు పారిశ్రామిక ప్రాంతాలు దెబ్బతిన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ కాస్త తగ్గి, చర్చలకు రావడానికి.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేసిన ఈ దాడులు కూడా ఒక కారణం. ఈ యుద్ధం వల్ల అమెరికా ఆర్థికంగా నష్టపోవడమే కాదు. ఆ దేశ పరపతి కూడా పోయింది. ఇకపై అమెరికా సైనికశక్తిని చూసి గతంలో భయపడినట్టుగా ఎవరూ భయపడే పరిస్థితి ఉండదు. ఇకపోతే యుద్ధం జరుగుతుండగా.. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టుబిగించి, రాకపోకలను కట్టడి చేయడంతో ఓ రకంగా చెప్పాంటే ట్రంప్‌కు ముచ్చెమటలు పట్టాయనే చెప్పాలి. అంతేగాకుండా ఇరాన్ ఎదురుదాడిని కూడా అమెరికా ఊహించి ఉండలేదు. నోటికొచ్చినట్టు మాట్లాడిన ట్రంప్.. ఇప్పుడు ర్మ్యూజ్ జలసంధిని తెరవాలంటూ పదేపదే బెదిరింపులు జారీ చేశారు. అదీ జరగలేదు. యుద్ధం మొదలైనరోజే సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీ చనిపోయినా.. ఆయన కుమారుడు మొజ్తబాకు పట్టంగట్టి ఇరాన్ ఈ యుద్ధాన్ని కొనసాగించింది. కాలక్రమంలో అగ్రనాయకులు ఎందరు మరణించినా.. యుద్ధాన్ని మాత్రం ఆపలేదు! ఓ రకంగా చెప్పాలంటే అమెరికాను సవాల్ చేసింది. ఒక దశలో తన దూకుడుతో అమెరికావిమానవాహక యుద్ధనౌకను సైతం వెనక్కి తగ్గేలా చేసింది. మా మీదకి దాడికి వస్తే.. ఈ ప్రాంతంలో నీ మిత్రదేశాలను నేను దెబ్బతీస్తా అని గల్ఫ్ దేశాలకు ముడిపెట్టి హెచ్చరించింది. దాడులు చేసి అమెరికాను నిలువరించ గలిగేలా ఎదురుదాడులతో బెంబేలు పెట్టింది. అత్యంత శక్తిమంతమైన అమెరికా సైన్యాన్ని, అత్యాధునిక సాంకేతికత కలిగిన ఇజ్రాయెల్‌ను ఎదుర్కొని ఇరాన్ తన ఉనికిని కాపాడుకుంది. బెరుకు లేకుండా యుద్ధం లోకి దిగింది. ఇప్పుడు లెబనాన్‌పై దాడులను ఆపకుంటే ర్మ్యూజ్ తెరిచేది లేదని ఉడుంపట్టు పట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కలసి ఇరాన్‌లోని అణు కేంద్రాలను ధ్వంసం చేసి ఉండవచ్చు. కానీ ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను మాత్రం స్వాధీనం చేసుకోలేకపోయాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌కు గతంలో లేని పట్టు ఇప్పుడు రావడానికి ఈ యుద్ధమే కారణ మైంది. ఇప్పుడా మార్గంలో టోల్ వసూలు ప్రతిపాదన ద్వారా దానిపై శాశ్వత నియంత్రణకు ఇరాన్ ప్రయత్నాలు చేస్తోంది. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ తన పట్టును కొనసాగించి, పూర్తిగా నియంత్రించ గలిగితే.. ఆ దారి గుండా ఎగుమతి, దిగుమతులకు యూఏఈ పూర్తిగా ఇరాన్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

# నెతన్యాహూకు స్వదేశంలో తీవ్ర వ్యతిరేకత


**కాల్పుల విరమణ ..రాజకీయ వైఫల్యం**

**ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్ విమర్శలు**

టెలిఅవీవ్,ఏప్రిల్9 యుద్ధ లక్ష్యాలను సాధించడంలో ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు విఫలమయ్యారని ఇజ్రాయెల్ ప్రతిపక్ష నాయకులు విమర్శలు గుప్పించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇజ్రాయెల్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్.. కాల్పుల విరమణ ఒప్పందాన్ని, ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ఆక్షేపించారు. ఇరాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని రాజకీయ వైఫల్యంగా అభివర్ణించారు. యుద్ధ లక్ష్యాలను సాధించడంలో నెతన్యాహు తీవ్రంగా విఫలమయ్యారని, ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ భద్రతకు ప్రమాదకరమని యైర్ లాపిడ్ పేర్కొన్నారు. 'మన చరిత్రలో ఇంతటి రాజకీయ విపత్తు ఎన్నడూ జరగలేదు. అహంకారం, నిర్లక్ష్యం, వ్యూహాత్మక ప్రణాళిక లేకపోవడం వల్ల నెతన్యాహు కలిగించిన రాజకీయ, వ్యూహాత్మక నష్టాన్ని పూడ్చడానికి మనకు సంవత్సరాలు పడుతుంది' అని ట్వీట్ చేశారు. సైన్యం తమకు అప్పగించిన పనులన్నీ పూర్తి చేసిందని, ప్రజలు కూడా అద్భుతమైన స్థైర్యాన్ని ప్రదర్శించారని, అయితే నెతన్యాహు రాజకీయంగా, వ్యూహాత్మకంగా విఫలమయ్యారని విమర్శించారు. తాను నిర్దేశిరచుకున్న లక్ష్యాలలో దేనినీ నెతన్యాహు సాధించలేకపోయారన్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్మూలించడం లేదా తీవ్రంగా దెబ్బతీయడాన్ని నెతన్యాహు యుద్ధానికి ప్రధాన లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని ఇజ్రాయెల్‌కు అస్తిత్వ ముప్పుగా అభివర్ణించారు. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి సామర్థ్యాలను నిర్వీర్యం చేయాలని, ఇరాన్ పాలనను బలహీనపరచాలని, దాని మిత్ర బృందాల నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకోవాలని నెతన్యాహు లక్ష్యాలుగా పెట్టుకున్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో నెతన్యాహు దారుణంగా విఫలమయ్యారని మాజీ ప్రధాని నాఫ్తాలి బెన్నెట్ విమర్శించారు. 'నాయకత్వం మనకు భ్రమలు కల్పించింది. వారి వాగ్దానాలన్నీ ఈ రాత్రి మన మొహం మీదే పేలిపోయాయి' అని బెన్నెట్ ట్వీట్ చేశారు. ఈ ఒప్పందం రాబోయే సంవత్సరాల పాటు ఇజ్రాయెల్ భద్రతను ప్రమాదంలో పడేసే ఒక సంపూర్ణ వైఫల్యం అని అభివర్ణించారు.

## తెలంగాణలో మండుతున్న ఎండలు

**ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్**



హైదరాబాద్,ఏప్రిల్ 9 తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 10 గంటల నుంచే భానుడి భగభగలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మరో 3 డిగ్రీలు పెరుగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. గురువారం ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, మిగతా అన్ని జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఎండలు, వడగాలులతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో జనం బయటకు రావాలనే జంకుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. రెండు ఆవర్తన ద్రోణుల ప్రభావంతో వచ్చే వారంపాటు పొడి వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నది. బుధవారం రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది. దీంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్టు తెలిపింది. వచ్చే మూడ్రోజులు ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరుగుతాయని వెల్లడించింది. గతేడాదితో పోలిస్తే అన్ని జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరించింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో అత్యధికంగా 41.6 డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో 41.5, నల్లగొండ జిల్లా నేరడుగొమ్మలో 41.5, సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులో 41.4, జనగామ జిల్లా పాలకుర్తిలో 41.2, వరంగల్ జిల్లా సంగెంలో 41.2, హైదరాబాద్‌లో 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వెల్లడించింది. ప్రజలు బయటకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా....

- **సైనిక బలగాలు ఇరాన్ చుట్టూ కొనసాగుతాయి**
- **స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

వాషింగ్టన్,ఏప్రిల్9 అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు అక్కడే కొనసాగుతాయని తెలిపారు. ఇరాన్–అమెరికా మధ్య బుధవారం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైనవి ఇరాన్ పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయని ట్రంప్ పేర్కొన్నారు .యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తి స్థాయి ఒప్పందం అమలయ్యేంత వరకు సైనికులు వెనక్కి రారని ట్రంప్ తెలిపారు. ఒకవేళ ఒప్పందాన్ని ఇరాన్ పాటించకపోతే మునుపెన్నడూ చూడని స్థాయిలో విరుచుకుపడతామని హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మార్గం సురక్షితంగా ఉండాలని, నౌకాయానం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా సైన్యం అక్కడే విశ్రాంతి తీసుకుంటూ, తమ తదుపరి మిషన్ కోసం ఎదురుచూస్తుందన్నారు. మరోవైపు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు భారీగా కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో కనీసం 254 మంది మరణించినట్టు వార్తలు వస్తున్నాయి. 1,100

మందికి పైగా గాయపడ్డారని సమాచారం. ముఖ్యంగా బీరుట్, దక్షిణ లెబనాన్ ప్రాంతాల్లో నష్టం మరింత తీవ్రంగా ఉందని వార్తలు వస్తున్నాయి.

## పాక్‌ను ముందు పెట్టి అమెరికా నాటకం

- **హోర్మ్యూజ్ తెరుచుకునేలా కాల్పుల విరమణ**
- **లెబనాన్‌పై దాడులతో మళ్లీ పీటముడి**




న్యూఢిల్లీ,ఏప్రిల్9 40 రోజుల పాటు కొనసాగిన యుద్ధానికి తెర దించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య రాజీ కుదిరింది. రెండు దేశాల మధ్య రాజీ కుదర్చటాన్ని పాకిస్థాన్ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. తనను తాను శాంతిదూతగా చెప్పుకుంటోంది. ఇలాంటి సమయంలో బ్రిటన్‌కు చెందిన ది ఫైనాన్షియల్ టైమ్స్ న్యూస్ పేపర్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. అమెరికా ఒత్తిడి కారణంగానే పాకిస్థాన్ మధ్యవర్తిత్వం చేయడానికి ముందుకు వచ్చింది. ఇరాన్, అమెరికాల మధ్య రాజీ కుదిరితే హోర్ముజ్ జలసంధి మళ్లీ తెరుచుకుంటుందని అమెరికా భావించింది. అందుకే ఇరాన్‌ను యుద్ధం ఆపేలా ఒప్పించమని పాకిస్థాన్‌ను కోరింది. గత కొన్ని వారాల నుంచి ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచింది. అమెరికా ఒత్తిడి కారణంగానే బలవంతంగా ఇరాన్‌తో చర్చలకు పాకిస్థాన్ ఒప్పుకుంది. ఎంతో కష్టం మీద ఇరాన్‌ను రాజీకి ఒప్పించింది. అమెరికాకు సంబంధించినంత వరకు పాకిస్థాన్ మధ్యవర్తి కాదు.. ఇరాన్‌తో సంధి చేసుకోవడానికి ఓ మార్గం మాత్రమేనని ది ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఇజ్రాయెల్ కారణంగా అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విఫలం అయ్యేలా ఉంది. ఇజ్రాయెల్ లెబెనాన్‌పై మిస్సైల్ దాడులు చేసింది. ఈ దాడుల్లో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసి వేసింది. దీంతో ట్రంప్ ఆగ్రహానికి గురయ్యారు. గురువారం ది ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు. 'అమెరికా ఈజ్ బ్యాక్. ఇప్పటికే బలహీనపడిన శత్రువును పూర్తిగా నిర్మూలించేందుకు సిద్ధంగా ఉన్నాం. హోర్ముజ్‌ను తెరవకపోతే దాడులు తప్పవు. ఒప్పందం కుదరకపోతే ఈసారి తీవ్రమైన దాడులు చేస్తాం. ఎన్నడూ లేని విధంగా ఇరాన్‌పై విరుచుకుపడతాం. ఇప్పటికే ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలున్నాయి. అణ్వాయుధాలను ఇరాన్ వదలాల్సిందేనని రాసుకొచ్చారు. అయితే ఇరాన్ కూడా పట్టుదలగానే ఉంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ మరోసారి హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. అమెరికా, ఇరాన్‌లు బుధవారం రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించాయి. దీనిలో భాగంగా, ప్రపంచ ఇంధన సరఫరాలను పునరుద్ధరించేందుకు వీలుగా హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఇరాన్ అంగీకరించింది. అమెరికా తీసుకున్న నిర్ణయానికి ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు మద్దతు తెలిపారు. అయితే లెబనాన్‌తో కాల్పుల విరమణ ఉండదని చెప్పారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. పది నిమిషాల వ్యవధిలో లెబనాన్‌లోని ప్రలు ప్రాంతాలపై సుమారు 100 ఎయిర్ స్టైక్స్ చేసింది. ఈ దాడుల్లో దాదాపు 180 మంది ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తోంది. 837 మంది గాయాల పాలయ్యారు. 1982 తర్వాత లెబనాన్‌పై జరిగిన అతిపెద్ద దాడి ఇదే కావడం గమనార్హం. లెబనాన్‌పై దాడులకు నిరసనగా ఇరాన్.. హోర్ముజ్ జలసంధిని తిరిగి మూసేసింది. మెరికా– ఇరాన్ మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో హిజ్బుల్లాను చేర్చలేదని పేర్కొంటూ, లెబనాన్‌లో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న సైనిక చర్యకు ట్రంప్ మద్దతు తెలిపారు. 'లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్యను ఒప్పందం నుంచి ఎందుకు మినహాయించార'ని ప్రశ్నించగా.. 'హిజ్బుల్లా కారణంగానే లెబనాన్‌ను ఒప్పందంలో చేర్చలేదు. అది కూడా త్వరలోనే పరిష్కారమవుతుంది. ఫర్వాలేదు' అని ట్రంప్ పేర్కొన్నారు.

## పాకిస్థాన్‌పై మాకు నమ్మకం లేదు

- **ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ సంచలన వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,ఏప్రిల్9 అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు పలికిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఒప్పందంలో మధ్యవర్తిత్వ పాత్ర పోషించిన పాకిస్థాన్‌పై తమకు నమ్మకం లేదని ఆ దేశ రాయబారి పేర్కొన్నారు. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ తాజాగా మాట్లాడుతూ.. శాంతి చర్చల్లో పాక్ పాత్రపై సందేహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను తాము విశ్వసించలేమని, అమెరికా తన స్వప్రయోజనాల కోసం ఆ దేశాన్ని మధ్యవర్తిగా ఉపయోగించు కోవాలని నిర్ణయించుకుందని తాను భావిస్తున్నట్టు అజార్ పేర్కొన్నారు. ఏదేమైనా ఇరాన్‌లో తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అమెరికాతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అమెరికా–మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ మద్దతు ఇస్తోందన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ఇరాన్ వరకే పరిమితం అని, లెబనాన్‌పై తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ రాయబారి వెల్లడించారు. ఇరాన్‌పై జరిపిన ఆపరేషన్‌కు, లెబనాన్‌కు ఎలాంటి సంబంధమూ లేదని తెలిపారు. దక్షిణ లెబనాన్ ప్రాంతం నుంచి హెజ్‌బొల్లా మౌలిక సదుపాయాలను పూర్తిగా తొలగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.





**ఉత్తమ నటులుగా నాగచైతన్య, రష్మిక**

భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్ 2026 విజేతలను ప్రకటించారు. ప్రతి ఏడాది దేశంలోని పలు భాషల చిత్ర పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఈ అవార్డులు, ఈసారి కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

తెలుగు విభాగంలో యువసామ్రాట్ నాగచైతన్య 'తండేల్' సినిమాలో తన నటనకు గాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో ఉత్తమ నటిగా అవార్డు అందుకోనుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ తెలంగాణ గద్దర్ అవార్డ్సులో ఉత్తమ నటీనటులుగా గుర్తింపు పొందగా, ఇప్పుడు ఎఔఅంలో కూడా అదే కేటగిరీలో విజేతలుగా నిలవడం విశేషం. ఇక తెలుగు విభాగంలో ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి గాను ఎంపికయ్యారు. అదే సినిమాలో నటించిన మాస్టర్ రేవంత్ (బుల్లిరాజు)కు ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు లభించింది. హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకే బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలోనూ అవార్డు రావడం విశేషం. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా రామ్ జగదీష్ ('కోర్ట్') ఎంపికయ్యారు. ఇతర భాషల్లో కూడా పలువురు ప్రముఖులు అవార్డులు సొంతం చేసుకున్నారు. తమిళంలో దుల్కర్ సల్మాన్ ఉత్తమ నటుడిగా, సిమ్రాన్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. కన్నడలో రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో ఉత్తమ నటుడు, దర్శకుడు అవార్డులు అందుకోగా, అదే సినిమా ఉత్తమ చిత్రంగా కూడా నిలిచింది. మలయాళంలో నివిన్ పౌలీ ఉత్తమ నటుడిగా నిలిచారు. హిందీలో రణవీర్ సింగ్ ఉత్తమ నటుడిగా, యామీ గౌతమ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు.

ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 16న ముంబైలో జరగనుంది. ఈ వేడుకకు టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి మరియు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ హోస్టులుగా వ్యవహరించనున్నారు. సీనియర్ నటి రేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## డెకాయిట్ బ్లాక్ బస్టర్ అందుకోవాలి

- సుప్రియను అభినందిస్తూ సమంత పోస్ట్



కొన్ని రోజుల నుంచి సోషల్ మీడియాలో 'డెకాయిట్' సందడి కనిపిస్తోంది. అడివి శేష్ హీరోగా షానియల్ డియో తెరకెక్కించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు అందరూ ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. తాజాగా నటి సమంత టీమ్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ చిత్ర నిర్మాత సుప్రియను ఉద్దేశించి ఇన్‌స్టాలో స్టోరీ పెట్టారు. 'సుప్రియ.. 'డెకాయిట్' కోసం నువ్వు పడిన కష్టం, నీ పట్టుదల, సినిమాపై నీకున్న అంకితభావం అన్నీ నేను స్వయంగా చూశాను. బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడానికి నీకంటే ఎవరూ అర్హులు కారు. దేవుడి ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉండాలి' అని సమంత అన్నారు. 'డెకాయిట్' విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్‌కు ముందుగానే శుభాకాంక్షలు తెలిపారు. రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. శేష్ సరసన మృణాల్ నటించగా.. బాలీవుడ్ నటుడు, దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా కనిపించనున్నారు. విడుదల తేదీ ప్రకటించిన నాటినుంచి చిత్రబృందం జోరుగా ప్రచారం చేసి సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. టీజర్, ట్రైలర్ ఆకట్టుకునేలా ఉండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.

## హారర్ కామెడీతో కొరియన్ కనకరాజు




వరుణ్ తేజ్ కథానాయకుడిగా రానున్న చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితికా నాయక్ కథానాయిక. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ కథకి ఇండియా – కొరియా నేపథ్యాన్ని జోడించి రూపొందిస్తున్న చిత్రమిది. తమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇస్తూ టీమ్ ఫన్నీ వీడియోను విడుదల చేశారు. ఏప్రిల్ 11న ఈ పాటను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సాంగ్స్ 'ఓజీ' స్థాయిలో ఉండాలని తమన్‌తో వరుణ్‌తేజ్ సరదాగా చెప్పారు.

## పెద్దిలో పాట కోసం నాయికాన్వేషణ



రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలోని ప్రత్యేకగీతాన్ని త్వరలోనే తెరకెక్కించనున్నారు. అందుకు సంబంధించిన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆ గీతంలో రామ్‌చరణ్‌తో కలిసి ఆడిపాడే కథానాయికని ఎంపిక చేయడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఇప్పటికే పలువురు కథానాయికల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా... తెలుగమ్మాయి మానస వారణాసి కూడా ఈ రేసులోకి వచ్చింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ఆకట్టుకున్నారు మానస వారణాసి. చిత్రబృందం పరిశీలనలో ఆమె పేరు ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా విడుదల తేదీపైన త్వరలోనే స్పష్టత రానుంది.

# తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో మార్పు కమిషనర్ సీతా దయాకర్ రెడ్డి

**బాలల భద్రత, విద్య, ఆరోగ్యం అందేలా సమగ్ర చర్యలు కలెక్టర్ అంకిత్**

**చైల్డ్ రైట్స్‌పై ఉమ్మడి ఖమ్మం జిల్లా సమీక్షా సమావేశం నిర్వహణ**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/9 ఏప్రిల్/ అక్షరం న్యూస్ :

ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, బాలల భద్రతపై సమగ్ర సమీక్ష నిర్వహించేందుకు బాలల హక్కులపై సమీక్ష సమావేశం గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల కమిషనర్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూలి తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో మత్తు పదార్థాల నియంత్రణ, మరుగుదొడ్ల వినియోగం, బాల్య వివాహాల నివారణ, లింగ నిర్ధారణ కేసుల అరికట్టడంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి కమిషన్‌కు తెలియజేస్తే తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లల ఎదుగుదలకు కీలకమని పేర్కొంటూ పోషకాహారం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా ములకలపల్లి ధర్మన్న నగర్‌లో అంగన్వాడీ కేంద్రం లేకపోవడం గమనించామని, అటవీ శాఖ అనుమతుల సమస్యల కారణంగా పిల్లలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అవసరమైతే కంటైనర్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజన్ సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే వ్యవసాయ కూలీల పిల్లల సమస్యల పరిష్కారానికి అంతర్రాష్ట్ర స్థాయిలో సమన్వయం అవసరమని తెలిపారు .జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలి బాలల భద్రత, విద్య, ఆరోగ్యం అందేలా సమగ్ర చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో బాలసదన్ ద్వారా పిల్లల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని, 1098 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పిల్లల సమస్యలపై తక్షణ స్పందన అందిస్తున్నామని చెప్పారు. అంగన్వాడీ నుండి కళాశాల స్థాయి వరకు మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో పదో తరగతి ఉత్తీర్ణతలో బాలికలు ముందంజలో ఉన్నారని, గిరిజన ఆశ్రమ పాఠశాలలతో పాటు అన్ని పాఠశాలల్లో పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ 23 తరువాత బడిబాట కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లో డ్రాప్ అవుట్‌లపై ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు . పాఠశాలలు, కళాశాలల పర్యవేక్షణ కోసం మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకంపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సికిల్ సెల్ అనీమియా నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి హెల్త్ క్యాంపుల ద్వారా కేసులను గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో బాల్య వివాహాల నివారణతో పాటు గంజాయి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలో నమోదైన పోక్సో, బాల్య వివాహ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో గిరిజన అటవీ ప్రాంతాల్లో గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాల ద్వారా గల్లంతైన పిల్లలను గుర్తించి రక్షణ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా 2023, 2024, 2025 సంవత్సరాలలో జిల్లాలో నమోదైన పోక్సో, బాల్య వివాహాలు తదితర కేసుల వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులు బాలల హక్కుల పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్‌కు వివరించారు. బాలల హక్కుల పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రతి బాలుడికి సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు కట్టుబడి పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. అనంతరం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ద్వారా బాలల హక్కుల పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలు, తీసుకోవలసిన చర్యలపై సమగ్రంగా చర్చించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కమిటీ మెంబర్లు కంచికచర్ల వందన గౌడ్, చందన, అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత, వచన్ కుమార్, భరత రాణి, సుమిత్ర దేవి, సాధిక్ భాష, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, ఖమ్మం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి విజేత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ క్యాపిటల్స్‌ను ముంచిన ఐపీఎల్ రూల్..

ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. గెలవాల్సిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో కేవలం 1 పరుగు తేడాతో ఢిల్లీ ఓడిపోయింది. అయితే, ఈ ఓటమికి కేవలం ఆటగాళ్ల ప్రదర్శన మాత్రమే కాదు, ఐపీఎల్‌లోని ఒక విచిత్రమైన నియమం కూడా కారణమని ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. మాజీ క్రికెటర్లు సైతం ఈ నిబంధనపై మండిపడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్ 10వ ఓవర్లో ఒక వింత సంఘటన జరిగింది. నితీష్ రాణా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఎల్బీడబ్ల్యూ అప్పీల్ రావడంతో అంపైర్ అవుట్ ఇచ్చాడు. అయితే, ఆ సమయంలో రాణా ఒక పరుగు పూర్తి చేశాడు. కానీ నితీష్ రాణా రివ్యూ తీసుకోగా, బంతి గ్లోవ్స్‌కు తగిలిందని తేలింది. డీఆర్‌ఎస్‌లో అంపైర్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని నాటౌట్ ప్రకటించాడు. ఇక్కడే అసలు సమస్య మొదలైంది. ఐసీసీ నియమం ప్రకారం అంపైర్ అవుట్ అని వేలు ఎత్తగానే ఆ బంతి డెడ్ అయినట్లు లెక్క. దీంతో రాణా తీసిన ఆ ఒక్క పరుగును స్కోరు బోర్డులో చేర్చలేదు. ఒకవేళ ఆ రన్ ఇచ్చి ఉంటే మ్యాచ్ టై అయ్యేది లేదా ఢిల్లీ గెలిచేది. ఈ నిబంధనను మార్చాలని ఎప్పటి నుంచో మొత్తుకుంటున్నా, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ పట్టించుకోకపోవడం ఇప్పుడు ఢిల్లీకి శాపంగా మారింది. కేవలం రూల్ మాత్రమే కాదు, ఆఖరి ఓవర్లో డేవిడ్ మిల్లర్ తీసుకున్న నిర్ణయం కూడా అందరినీ విస్మయానికి గురిచేసింది. ఢిల్లీ గెలవాలంటే చివరి ఓవర్లో 13 పరుగులు కావాలి. మిల్లర్ అప్పటికే మంచి ఊపులో ఉన్నాడు. చివరి రెండు బంతులకు 2 పరుగులు అవసరమైన దశలో.. ప్రసిద్ధ్ కృష్ణ వేసిన ఐదో బంతిని మిల్లర్ ఆడాడు. కానీ విచిత్రంగా ఆయన పరుగు తీయడానికి నిరాకరించాడు. తనే స్ట్రైకింగ్‌లో ఉండి చివరి బంతికి ఫోర్ లేదా సిక్స్ కొట్టి గెలిపించాలనే అతివిశ్వాసంతో ఆయన పరుగు తీయలేదు. కనీసం ఆ రన్ తీసుంటే స్కోరు సమమయ్యేది. చివరి బంతికి 2 పరుగులు కావాలి. మిల్లర్ కనీసం బంతిని తాకలేకపోయాడు. కనీసం బై రన్ తీసి మ్యాచ్‌ను టై చేద్దామని నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న కుల్దీప్ యాదవ్ వేగంగా పరిగెత్తాడు. కానీ వికెట్ కీపర్ జోస్ బట్లర్ అప్రమత్తంగా ఉండి కుల్దీప్‌ను రన్ అవుట్ చేశాడు. దీంతో గెలుపు ముంగిట ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ ఒక్క పరుగు తేడాతో ఓటమిని చవిచూసింది. 210 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చివరి వరకు పోరాడినప్పటికీ, అదృష్టం ఢిల్లీ వైపు లేదు. ఈ మ్యాచ్ ఫలితం తర్వాత ఐపీఎల్ నిబంధనలపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అంపైర్ తప్పుడు నిర్ణయం వల్ల ఒక పరుగు కోల్పోవడం ఏ రకమైన న్యాయమని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ప్రముఖ స్టాండప్ కమెడియన్ అభిజిత్ గంగూలీ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు. ఆటగాళ్ల కష్టానికి ఫలితం దక్కకుండా ఇలాంటి సాంకేతిక నిబంధనలు అడ్డురావడం క్రికెట్ స్ఫూర్తికే విరుద్ధమని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

# తప్పుడు బంతితో అతన్ని డకౌట్ చేశా


### గుజరాత్ టైటాన్స్ స్పిన్ సెన్సేషన్ రషీద్ ఖాన్



గుజరాత్ టైటాన్స్ స్పిన్ సెన్సేషన్, అఫ్గాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ తిరిగి ఫామ్ అందుకున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో రషీద్ ఖాన్(3/17) వికెట్లతో గుజరాత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ విన్నర్, ఇన్ ఫామ్ బ్యాటర్ సమీర్ రిజ్వీతో పాటు నితీష్ రాణా, కెప్టెన్ అక్షర్ పటేల్‌లను రషీద్ తన స్పిన్‌తో బోల్తా కొట్టించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.సమీర్ రిజ్వీని క్లీన్ బౌల్డ్ చేసిన విధానం ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. సుదీర్ఘ విరామం తర్వాత మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చడంపై రషీద్ ఖాన్ సంతోషం వ్యక్తం చేశాడు. సమీర్ రిజ్వీని రాంగ్ డెలివరీతో బోల్తా కొట్టించానని చెప్పిన రషీద్.. అక్షర్ పటేల్ వికెట్ కోసం ముందే ప్లాన్ చేశానని వెల్లడించాడు.'ఈ మ్యాచ్ సాగిన విధానం చాలా సంతోషాన్నిచ్చింది. ఈ ఉత్కంఠ పోరులో గెలవడం మరింత ఆనందాన్ని ఇచ్చింది. ఈ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు నాకు చాలా ప్రత్యేకం. గత 7-8 నెలల విరామం తర్వాత రీఎంట్రీ ఇవ్వడం, మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేయడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం నా శరీరం బాగా సహకరిస్తోంది. నా ఆత్మవిశ్వాసం కూడా రెట్టింపు అయ్యింది. సరైన ప్రదేశాల్లో బంతులు వేస్తూ రెండు వైపులా స్పిన్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను.ఈ మ్యాచ్‌లో నా బెస్ట్ వికెట్ సమీర్ రిజ్వీని ఔట్ చేయడమే. చాలా రోజుల తర్వాత నాకు ఇలాంటి వికెట్ దక్కింది. ఒక లెగ్ స్పిన్నర్‌గా.. రాంగ్ డెలివరీ(గూగ్లీ)తో బ్యాటర్‌ను బోల్తా కొట్టించి వికెట్ తీయడం అనేది ఎప్పుడూ గొప్ప అనుభూతే. ఇది నాకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది.అక్షర్ పటేల్ వికెట్ కోసం ప్రాక్టీస్‌లోనే ప్లాన్ చేశాను. నేను ఆఖరి ఓవర్ వేస్తున్నప్పుడు అక్షర్ పటేల్ క్రీజులో ఉంటే.. రిస్క్ తీసుకోవాలనుకున్నాను. అతను బౌండరీ బాదినా.. వికెట్ తీయడమే ముఖ్యమని భావించాను. సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బంతిని వేయడంతో అతని వికెట్ దక్కింది. ఇది అత్యంత ఉత్కంఠభరితమైన మ్యాచ్‌ల్లో ఒకటి. గత నాలుగైదు ఏళ్లుగా గుజరాత్ టైటాన్స్ జట్టు ఇలాంటి క్లోజ్ గేమ్స్‌లో భాగమవుతూనే ఉంది. దాంతో చివర్లో భావోద్వేగాలను అదుపు చేసుకోగలిగాం. ప్రతి బంతిపై ఏకాగ్రత పెట్టడం, మన వంతు వంద శాతం కష్టపడటం, బ్యాటర్ కొట్టడానికి కష్టమయ్యే బంతులు వేయడంపైనే మేం దృష్టి పెట్టాం. చివరికి విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది.'అని రషీద్ ఖాన్ చెప్పుకొచ్చాడు. సాధారణంగా లెగ్ స్పిన్నర్ వేసే బంతి పిచ్ పైన పడిన తర్వాత కుడి చేతి వాటం బ్యాటర్‌కు దూరంగా అంటే లెగ్ సైడ్ నుంచి ఆఫ్ సైడ్ వైపు వెళ్తుంది. అలాకాకుండా బంతి ఆఫ్ సైడ్ పడి లోపలికి వస్తే రాంగ్ డెలివరీ అంటారు. లెగ్ స్పిన్నర్ తన యాక్షన్‌ను మార్చకుండానే.. బంతిని వేసేటప్పుడు చేతిని తిప్పే విధానాన్ని స్వల్పంగా మారుస్తాడు. దీనివల్ల బంతి పిచ్ పైన పడిన తర్వాత బ్యాటర్‌కు దూరంగా వెళ్లకుండా.. లోపలికి అంటే ఆఫ్ సైడ్ నుంచి లెగ్ సైడ్ వైపు వస్తుంది. దీన్నే గూగ్లీ అంటారు. బ్యాటర్ ఆ బంతిని సాధారణ లెగ్ స్పిన్ అనుకుని ఆడబోతాడు. కానీ అది అనూహ్యంగా లోపలికి రావడంతో క్లీన్ బౌల్డ్ అవ్వడం లేదా ఎల్బీడబ్ల్యూ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సమీర్ రిజ్వీ కూడా ఇలానే పొరబడి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. గత రెండు మ్యాచ్‌ల్లో సమీర్ రిజ్వీ ఢిల్లీ క్యాపిటల్స్ విజయంలో కీలక పాత్ర పోషించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.

# రాకాలో అల్లు ద్విపాత్రాభినయనం

### రమ్యకృష్ణ కూడా కీ రోల్





అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పుకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది.ఈ చిత్రంలో దీపిక పదుకొణెళి ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరోవైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుక్‌పై స్పందించిన రమ్యకృష్ణ.. 'పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి' అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం విడుదలైన రూపం ప్రతినాయక పాత్రదేనని చెబుతున్నారు. ఈ చిత్రంలో ఒకరి కంటే ఎక్కువ కథానాయికలు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. సమంత రూత్ ప్రభు, రష్మిక మంధాన పేర్లు వినిపిస్తున్నప్పటికీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇక 'రాకా' అనే పదానికి రాక్షసుడు, పౌర్ణమి చంద్రుడు వంటి అర్థాలున్నాయి. ఈ చిత్రంలో నాయకుడి లోపల ఉన్న చీకటి, విధ్వంసక శక్తిని చూపించేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. విజ్ఞానకథాంశం, అసాధారణ శక్తుల నేపథ్యంతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారు.

# క్యాప్ కోసం కొట్లాట..

ఐపీఎల్ 2026 సీజన్ ఇప్పుడిప్పుడే అసలైన హీట్ అందుకుంటోంది. లీగ్‌లో 14 మ్యాచ్‌లు ముగిసేసరికి పాయింట్ల పట్టికతో పాటు, ఆరెంజ్ క్యాప్ (అత్యధిక పరుగులు), పర్పుల్ క్యాప్ (అత్యధిక వికెట్లు) రేసు రసవత్తరంగా మారింది. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ రాజస్థాన్ రాయల్స్ యంగ్ సెన్సేషన్ యశస్వి జైస్వాల్ దగ్గర ఉంది. ముంబై ఇండియన్స్‌పై ఆడిన 77 పరుగుల వీరోచిత ఇన్నింగ్స్‌తో ఆయన టాప్ ప్లేస్‌కు చేరుకున్నాడు. కేవలం 3 మ్యాచ్‌ల్లోనే 170 స్ట్రైక్ రేట్‌తో 170 పరుగులు చేసి బ్యాటర్లందరినీ వెనక్కి నెట్టేశాడు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన సమీర్ రిజ్వీ 160 పరుగులతో రెండో స్థానంలో ఉంటే, సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర బ్యాటర్ హెన్రిక్ క్లాసెన్ 145 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. విశేషం ఏంటంటే, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 122 పరుగులతో టాప్-4లో నిలిచి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు.బౌలింగ్ విభాగంలో రవి బిష్ణోయ్ పర్పుల్ క్యాప్‌ను తన ఆధీనంలో ఉంచుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న ఈ లెగ్ స్పిన్నర్ 3 మ్యాచ్‌ల్లో 7 వికెట్లు పడగొట్టి అగ్రస్థానంలో నిలిచాడు. ప్రసిద్ధ్ కృష్ణ 6 వికెట్లతో గట్టి పోటీ ఇస్తుండగా, రషీద్ ఖాన్, లుంగీ ఎన్గిడి వంటి స్టార్ బౌలర్లు 5 వికెట్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ సీజన్‌లో స్పిన్నర్లు మరియు పేసర్ల మధ్య వికెట్ల వేట పోటాపోటీగా సాగుతోంది. ఈ సీజన్ లో ఇప్పటివరకు ఒక ఇన్నింగ్స్ లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు కేఎల్ రాహుల్ పేరిట ఉంది. గుజరాత్ టైటాన్స్‌పై ఆయన చేసిన 92 పరుగులు హైలైట్‌గా నిలిచాయి, అయితే దురదృష్టవశాత్తు ఆ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కేవలం 1 పరుగు తేడాతో ఓటమిపాలైంది. బౌలింగ్ విషయానికి వస్తే, రవి బిష్ణోయ్ అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. గుజరాత్ టైటాన్స్‌పై 4 ఓవర్లలో 41 పరుగులిచ్చి 4 వికెట్లు తీసి ఈ సీజన్ బెస్ట్ స్పెల్ నమోదు చేశాడు. బ్లెస్సింగ్ ముజరబానీ కూడా ఒక మ్యాచ్‌లో 4 వికెట్లు తీసి తన సత్తా చాటాడు. మొత్తం మీద ఐపీఎల్ 2026 మొదటి 14 మ్యాచ్‌లు చూస్తుంటే యువ ఆటగాళ్లు, అనుభవజ్ఞుల మధ్య పోరు స్పష్టంగా కనిపిస్తోంది. రోహిత్ శర్మ 118 పరుగులతో టాప్-5 లో కొనసాగుతూ ముంబై ఇండియన్స్‌కు భరోసానిస్తున్నాడు. నేడు కోల్‌కతాలో జరగబోయే మ్యాచ్‌తో ఈ లిస్టులో మళ్ళీ మార్పులు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా కేకేఆర్ స్పిన్నర్లు సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి పర్పుల్ క్యాప్ రేసులోకి వస్తారేమో వేచి చూడాలి.

## ఒడుదొడుకులు ఎదురైతే భరించడం కష్టంగా ఉంటుంది



భారత క్రికెట్‌లో మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఒక ఫైటర్. భయంకరమైన క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూనే 2011 వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ టోర్నీలో మ్యాచ్ మ్యాచ్‌కూ యువీ ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. రోజులు గడుస్తున్న కొద్దీ అనారోగ్యానికి గురయ్యాడు. అయినప్పటికీ భారత్ కోసం ఆడి 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాడు. అవి యువీ జీవితంలో అత్యంత క్లిష్టమైన రోజులు. అయితే ఆ పరిస్థితు లను యువీ తాజాగా గుర్తుచేసుకున్నాడు. తనకు క్యాన్సర్ ఉందని ఎలా గుర్తించాడో వివరంగా చెప్పాడు. ఈ మేరకు మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్‌తో జరిగిన ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడాడు.మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ రిటైర్మెంట్ తర్వాత భారత్ తరపున టెస్టులు ఆడాలని ఆశించినట్లు యువరాజ్ తెలిపాడు. అప్పటికే టెస్టుల్లో యువీ అరంగేట్రం చేసినప్పటికీ జట్టులో సుస్థిర స్థానం కోసం చాలా ఏళ్లు ఎదురుచూశాడు. అలాంటి సమయంలో తనకు వెస్టిండీస్-ఇంగ్లాండ్ పర్యటనలో అవకాశం వచ్చింది. దీంతో ఆ అవకాశాన్ని ఏ పరిస్థితు ల్లోనూ వదులుకోకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పాడు. అయితే వరల్డ్‌కప్ టోర్నీ ముగిసిన తర్వాత పరిస్థితి విషమించిందని, సరిగ్గా అప్పుడే తన క్యాన్సర్ పరిస్థితి గురించి డాక్టర్ నితేశ్ రోహత్గి వివరిం చారని అన్నాడు.'మన కెరీర్ ఉన్నత శిఖరాల్లో ఉన్నప్పుడు ఒడుదొడుకులు ఎదురైతే భరించడం కష్టంగా ఉంటుంది. ఒక క్రీడాకారుడిగా, ఎప్పుడూ అనారోగ్యం గురించి ఆలోచించము. కానీ ప్రపంచకప్ ముగిసిన కొద్దికాలానికే పరిస్థితి విషమించింది. కాలక్రమేణా క్రికెట్ ఆడుతుండగానే నా ఆరోగ్యం క్షీణించడం మొదలైంది. అదే సమయంలో గంగూలీ రిటైర్మెంట్‌తో నాకు జట్టులో స్థానం లభించింది. ఏది ఏమైనా ఆ ఛాన్స్ వదులుకోవద్దని ఫిక్స్ అయ్యాను. అయితే అప్పుడే నా అనారోగ్యం గురించి మా డాక్టర్ నితేశ్ వివరించాడు' నా స్కానింగ్‌లను పరిశీలించిన అతడు నా గుండె-ఊపిరితిత్తుల మధ్య ఒక కణితి ఉందని, నేను అలాగే క్రికెట్‌లో కొనసాగితే గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని చెప్పాడు. అంతేకాకుండా కీమోథెరపీ చికిత్స చేయించుకోకపోతే నేను మహా అయితే ఇంకో 3 నుంచి 6 నెలలే బతికే అవకాశం ఉందని అన్నాడు. దీంతో దీనిపై లోతుగా ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆ క్షణం నేను గ్రహించాను' అని యువరాజ్ చెప్పాడు. అలా తనకు క్యాన్సర్ ఉందని గుర్తించినట్లు వివరించాడు. కాగా, టెస్టుల్లో యువీ 2003లో అరంగేట్రం చేశాడు. కెరీర్‌లో మొత్తం 40 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 1900 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే బౌలింగ్?లో 9 వికెట్లు కూల్చాడు. ఇక 2012లో ఇంగ్లాండ్‌తో తన కెరీర్‌లో ఆఖరి టెస్టు మ్యాచ్ ఆడాడు. ఇందులో రెండు ఇన్నింగ్స్‌ల్లో 32, 11 పరుగులు చేశాడు.

## చెన్నై జట్టును తక్కువ అంచనా వేయలేం

### సన్‌రైజర్స్ స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్



ఐపీఎల్ 2026 సీజన్ రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే 13 మ్యాచ్‌లు ముగియగా, జట్ల మధ్య పోరు హోరాహోరీగా మారుతోంది. ఈ క్రమంలో ఏప్రిల్ 18న హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ , చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య బిగ్ ఫైట్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు అందరి ఫోకస్ ఎంఎస్ ధోనీపైనే ఉంది. గాయం కారణంగా ధోనీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ నేపథ్యంలో సన్‌రైజర్స్ స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ చెన్నై జట్టుపై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధోనీ లేకపోవడం సీఎస్‌కే బలాన్ని తగ్గిస్తుందని తాను భావించడం లేదని క్లాసెన్ స్పష్టం చేశారు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఐపీఎల్‌లో అద్భుతమైన రికార్డు ఉందని, వారు ఎప్పుడూ పటిష్ఠమైన జట్టుగానే బరిలోకి దిగుతారని హెన్రిచ్ క్లాసెన్ పేర్కొన్నారు. "ధోనీ మైదానంలో లేనంత మాత్రాన ఆ జట్టు బలహీనపడదు. వారి సెటప్‌లో ఉన్న ప్రతి ఆటగాడు ప్రతిభావంతుడే. విదేశీ ఆటగాళ్లతో పాటు స్వదేశీ కుర్రాళ్లు కూడా మ్యాచ్‌ను గెలిపించగలరు" అని క్లాసెన్ అభిప్రాయపడ్డారు. జియోస్టార్ ప్రెస్ రూమ్‌లో జరిగిన ఇంటర్వ్యూలో ఆయన సీఎస్‌కే జట్టుపై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ధోనీ లేకపోవడం వల్ల తమ పని సులభం అవుతుందని తాము అనుకోవడం లేదని ఆయన తెలిపారు.చెన్నై సూపర్ కింగ్స్ జట్టును మరో కీలక ఆటగాడి రాకతో మరింత బలం పెరిగినట్లయ్యింది. దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్ గాయం నుంచి కోలుకుని జట్టుతో చేరబోతున్నాడని క్లాసెన్ వెల్లడించారు. ధోనీలాగే బ్రెవిస్ కూడా ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడటం వల్ల మొదటి మూడు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. బ్రెవిస్ మిడిల్ ఆర్డర్‌లో వస్తే చెన్నై బ్యాటింగ్ మరింత బలోపేతం అవుతుందని, అది తమ బౌలర్లకు సవాల్‌గా మారుతుందని క్లాసెన్ చెప్పుకొచ్చారు. క్లాసెన్ తన సొంత దేశపు ఆటగాడైన బ్రెవిస్ సామర్థ్యం గురించి మేనేజ్‌మెంట్‌ను హెచ్చరించారు.చెన్నై జట్టు టాప్ ఆర్డర్ గురించి మాట్లాడుతూ క్లాసెన్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609